13-6-54

నాలుగు వేటీలు ఐ.జి 0-1-0

గోలకొండ పత్రిక

తెలంగాణమునుండి వెలువడు ఏకైక జాతీయ దినపత్రిక

ఫోన్ నెం. 4280

హైద్రాబాద్ 13-6-54 ఆదివారం

స్థాపితము 1925 | రిజిష్టరు నెం. 45 | సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ. | సంపుటము 7 | సంచిక 136

చవకయు మరియు శ్రేష్టమైనవి కొనండి.
ప్రఖ్యాతి చెందిన సిల్కు చీరెల
క్రొత్త సరుకు యిప్పుడే వచ్చినది.
ఒక పర్యాయము
వచ్చిన మీకే తెలియును.
దక్కన్ క్లాత్ హౌస్
అబిడ్ రోడ్, హైద్రాబాద్.

ఇన్‌ఫెన్‌టోన్
పిల్లలను
సంతోషపరిచినప్పుడు
బిగువైన పట్టు నిచ్చును.
HYDERABAD CHEMICAL & PHARMACEUTICAL WORKS LTD. HYDERABAD-DECCAN

ఆంధ్రదేశం రెండుగా చీలవలెనా?

పెక్కిన్న దృక్పథాలు

చెన్నారెడ్డిగారి తీర్మానానికి విచారం

అంధ్రులంతా దీన్ని ప్రతిఘటించాలని శ్రీ కాళేశ్వరరావు

హయిద్రాబాద్, జూన్ 12

విశాలాంధ్ర మహాసభ అధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు నేడొక విజ్ఞప్తి ప్రకటనజేస్తూ బెంగాల్ విషయం లార్డుకర్జన్ చేసి పట్లు ఆంధ్రదేశాన్ని విభజించాలనుకొన్ని వర్గాలుచేసే ప్రయత్నాలను తీవ్రంగా ఎదుర్కోవలసిందిగా యావత్ తెలుగు ప్రజానీకాన్ని కోరుతున్నారు.

రెండు తెలుగు రాష్ట్రాలకు అనుకూలంగా తీర్మానించిన పి. సి. సి. తెలంగాణ ప్రతినిధుల నిర్ణయాన్ని ప్రస్తావించి విశాలాంధ్రకు అనుకూలంగా నిలిచిన శ్రీయుతులు వల్లూరి బసవరాజు [illegible] గాజుల సత్యనారాయణరావు ఐ. పి. గురుమూర్తి [illegible] సీతయ్యగుప్త మీర్ అహ్మద్ [illegible] 13 గురు ప్రతినిధు[illegible] అభినందించారు.

[illegible] మంది తెలంగాణ ప్రతినిధులు [illegible] ఆంధ్రరాష్ట్రాలకు అనుగుణంగా [illegible] చేయడం వారి అభిప్రాయాన్ని [illegible] పరిగణించడానికి దానికి రాజ్యాంగ [illegible] విధివిలువలేదని ఆయనపేర్కొని యింకా ఇలా వివరించారు. హయిద్రాబాద్ రాష్ట్రాన్ని విభజించి తెలంగాణ మహారాష్ట్రాలా కర్నాటక ప్రాంతాలకు సమీపభాషా ప్రాంతాలలో విలీనంచేసి విశాలాంధ్రీకరణంయుక్త మహారాష్ట్రం ఐక్యకర్నాటకం ఏర్పాటు చేయాలని 1953 జూన్ 3వ తేదీన సర్వసభ్య సమావేశంచేసిన నిర్ణయాన్ని అదేనంత్ర నియమాల ప్రకారం సమావేశమై నిర్ణయించలేదు గాన్ల ఆ తీర్మానం ఇప్పటికీ నిలచిఉంది. స్వామీ రామానందతీర్థ రాజీనామా అనంతరం నూతన అధ్యక్షుడు శ్రీ కొండావెంకట రంగారెడ్డిగారు నామినేటు చేసిన నూతన కార్యవర్గంపై తీర్మానంలోని మొదటి భాగాన్ని (సంస్థానం విభజించబడాలని) ఆమోదించి రెండవ భాగాన్ని తిరస్కరించడం ద్వారా రాజ్యాంగ విరుద్ధమైన చర్య గైకొన్నది. పి. సి. సి నియమించిన ఉపసంఘం తయారుచేసిన డ్రాఫ్టు మెమోరాండంను అది యథాతథంగా ఆమోదించవలసింది. అలా చేయక అది తీర్మానంలోని రెండవ భాగాన్ని విడివిడిగా తెలంగాణ మరాట్వాడా కర్ణాటక ప్రతినిధులను ప్రత్యేక అభిప్రాయాన్ని కోరింది.

13 మంది డెలిగేట్లు, ఈ సమావేశానికి హాజరుగాని యితర డెలిగేట్లు హయిద్రాబాద్ రాజధానిగా విశాలాంధ్రం ఏర్పడాలనికోరుతూ రాష్ట్రాల పునర్విభజన కమీషన్‌కు ఒక మెమోరాండం సమర్పించాలని కాళేశ్వరరావుగారు కోరుతున్నారు.

తెలంగాణ రాష్ట్రాన్ని స్వయంపోషకం చేయడానికి సమీప ఆంధ్ర రాష్ట్రంలోని కొంత భాగాన్ని ఇందుచేర్చాలనే సూచనను ప్రస్తావించి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు తెలంగాణలోచేరడానికి ఏ ఆంధ్ర జిల్లా సన్నుతించదని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రరాష్ట్రం మధ్యప్రదేశ్, ఒరిస్సా, మద్రాసు, మైసూరు రాష్ట్రాలలోని తెలుగు ప్రాంతాలన్నీ విశాలాంధ్రను కోరుతూ రాష్ట్రాల పునర్విభజన కమీషన్‌కు మెమోరాండంలు సమర్పించాయి. తెలంగాణకూడ విశాలాంధ్రను హృదయపూర్వకంగా బలపరిచింది. తెలంగాణకు చెందిన 21 మంది కాంగ్రెసు శాసనసభ్యులు ఇతర రాజకీయ పక్షాల శాసనసభ్యులందరూ పంపించినమెమోరాండంలు, హయిద్రాబాదుంకిని, హైద్రాబాద్ నగరాలకా గ్రేటర్ సిటీ సన్లు తెలంగాణలోనిఅనేక ఇతర ప్రజానీకస్థలు, సంఘాలు పంపించిన మెమోరాండంలో 31మంది కాంగ్రెసు ప్రతినిధుల బలహీనస్వరానికి వ్యతిరేకంగా విశాలాంధ్రకు బలపరుస్తూఉన్నవి.

ఒకటికంటేయెక్కువగా ఒకే భాష మాట్లాడేరాష్ట్రాలు ఉండవచ్చునని పేర్కొనడానికి హిందీ ప్రాంతాలను ఉదాహరించడాన్ని తీవ్రంగా ఖండించి హిందీ జాతీయభాషఅనీ అది కోట్లాది ప్రజల మాతృభాషఅనీ కాళేశ్వరరావుగారు పేర్కొన్నారు విశాలాంధ్ర కంటే చాలఎక్కువ వైశాల్యంగల బెంగాల్‌ను లార్డుకరన్ విభజించకోరగా ప్రజలుప్రతిఘటించి పోరాడి రెండు రాష్ట్రాలుగా విడిపోకుండా చేశారు తర్వాత దేశవిభజనే బెంగాల్‌ను విభజించింది. విశాలాంధ్రకు యితరభాషా ప్రాంతాలన్ను అలాంటిదురదృష్టంకలుగరాదు. తమిళనాడు జనాభా 3కోట్ల భయించిచిపోవున్న ఎవ్వరూ రెండుతెలుగు రాష్ట్రాలను సూచించలేదు.

ఆంధ్రుల సర్వతోముఖాభివృద్ధికి విశాలాంధ్రం అత్యావశ్యకమనీఅది భారతదేశానికి బలంచేకూర్చే పటిష్టమైన రాష్ట్రంగా ఉంటుందని అయిన ముగింపులో పేర్కొన్నారు.

తెలంగాణను విభజించే ఉద్దేశం లేదు

శ్రీ పాగా పుల్లారెడ్డి ప్రకటనకు శ్రీపత్రీరావు ఖండన

హయిద్రాబాద్, జూన్ 12

పి. సి. సి. డెలిగేట్ శ్రీ ఎన్. శ్రీపత్ రావు ఒక ప్రకటనచేస్తూ విశాలాంధ్ర మహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ పాగా పుల్లారెడ్డి ఎం. ఎల్. ఏ. రెండు తెలుగు రాష్ట్రాల తీర్మాన ప్రతిపాదకుని ఆశయాన్ని వివరిస్తూ చేసిన ప్రకటనను ఖండిస్తూ ఆయన తనవైపుకు మెజారిటీని సంపాదించడానికి ఏవేవో చేశారని పేర్కొన్నాడు. ఇప్పుడు విశాలాంధ్రను వ్యతిరేకించే వారిలో విభేదాలు కల్పించడానికి ఆయన ప్రయత్నిస్తున్నారని ఈ శ్రీపత్ రావు ఆరోపిస్తున్నాడు. తెలంగాణను విభజించే ప్రసక్తిలేదని రెండు తెలుగు రాష్ట్రాల సరిహద్దులు మున్నగు విషయాలను పి.సి.సి కార్యవర్గం నియమించే ఉప సంఘం పరిశీలిస్తుందని అతడు పేర్కొన్నాడు. తెలంగాణ జిల్లాలు మధ్య ప్రదేశ్‌లోని చాందా, బస్తర్ ప్రాంతాలు ప్రస్తుత ఆంధ్ర రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలు కలిగిన ఒకరాష్ట్రం ఉండాలని తెలంగాణ ప్రతినిధుల చర్చల్లో ద్యోతకమయిందట. (ఎ.ఎన్.ఎస్)

ప్రత్యేక తెలంగాణ స్వయం సంపూర్ణ రాష్ట్రంకాగలదు

శ్రీ ఎస్. బి. గిరి వివరణ

హైద్రాబాద్, జూన్ 12

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంఏర్పడడానికి ఎట్టి అభ్యంతరాలూ ఉండకపోవడమేకాక అది ఇండియాలో ఒక నమూనా రాష్ట్రం కాగలదని కూడా నేడు రాష్ట్రమజ్దూర్ సంఘ తెలంగాణా నివేదికా రచనాసంఘ కన్వీనర్ శ్రీ ఎస్. బి. గిరి నేడొక ప్రకటనచేశారు. ఆయన ప్రత్యేక తెలంగాణా రాష్ట్రి వివరాల నిలా తెలిపారు:

"ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం 57 వేల చదరపు మైళ్ళ వైశాల్యము, 1.27 కోట్ల జనసంఖ్య, 19 నుండి 22 కోట్ల వరకు సంవత్సరాదాయం కలిగిఉంటుంది. తెలంగాణలోని 9 జిల్లాల సంవత్సరాదాయం కూడా 18 కోట్లు ఉండగలదు. కాగా తెలంగాణా పంజాబ్, మధ్య ప్రదేశ్, అస్సాం, ఒరిస్సా (పార్టు బి రాష్ట్రాలు)ల కన్న మంచిస్థితిలోనే ఉంటుంది. మైసూర్ 19.8, తిరుకొచ్చిన్ 16.3, రాజస్థాన్ 16.32, పెప్సు 5.9, సౌరాష్ట్ర 8.7 కోట్ల ఆదాయంతో నడుస్తున్న పార్టు బి రాష్ట్రాలు కావునవాటికన్నకూడా తెలంగాణరాష్ట్రంమేలుగాఉండగలదు. తెలంగాణలో ఖనిజసంపత్తి ఉంది. పరిశ్రమ విషయంలో కూడా పరిస్థితి తృప్తికరంగాఉంటుంది. తెలంగాణలో 3 బొగ్గుగనులు, 3 వస్త్రపు మిల్లులు; పండదార ఫ్యాక్టరీ, కాగితం ఫ్యాక్టరీ రెండు పవర్ ఆల్కహాల్ ఫ్యాక్టరీలు, రెండు గ్లాస్ ఫ్యాక్టరీలు, 4 సిగరెట్ ఫ్యాక్టరీలు, 13 అగ్గిపెట్టెల ఫ్యాక్టరీలు ఉన్నాయి. ఇటీర గ్రామ పరిశ్రమలు కూడా ఉన్నాయి. నిజాంసాగర్ జల విద్యుత్ ప్రాజెక్టు, రామగుండంఫర్టిలైజర్స్ కీర్తములద్వారా తెలంగాణ రాష్ట్రిములో విద్యుచ్ఛక్తి చవకగా దొరుకగలదు."

ఒకే భాషకు రెండు రాష్ట్రాలు కూడదు

సంయుక్త మహారాష్ట్రం వెనుకబడిన మరాట్వాడాకలిగ్రామ[illegible]

[illegible] జూన్ 12

[illegible] రాష్ట్ర పరిషత్తు [illegible] శాంతీయ కమిటీనారు [illegible] కమీషన్‌కు [illegible] మెమోరాండం [illegible] రెండు మరాఠీ రాష్ట్రాలవాదాన్ని ఖండించి ఒకేఒక మరాఠీరాష్ట్రం ఏర్పడాలని కోరింది.

దక్కను సంస్కృతిపేరుతో [illegible] ద్రాబాద్ రాష్ట్రాన్ని యథాతథంగా ఉంచాలనే వారి వాదాన్ని తీవ్రంగా విమర్శిస్తూ ఇంతవరకు హయిద్రాబాద్ రాష్ట్రంవలన కలిగిన నష్టాలను వివరించింది. హయిద్రాబాద్ రాష్ట్రం ఉత్తర దక్షిణ దేశాలమధ్య సుహృద్భావాన్ని కలిగించేదనే వాదన కూడ ఖండించబడింది. పెద్ద భాషారాష్ట్రాలు దేశ ప్రతిష్ఠను బలహీనం చేస్తాయనే వాదాన్ని కూడ ఈ మెమోరాండం తీవ్రంగా ఖండించింది. వెనుకబడిన మరాట్వాడా ప్రాంతాన్ని పురోగమించిన సంయుక్త మహారాష్ట్రంలోచేర్చడం చాలా లాభదాయకమని ఈ మెమోరాండం పేర్కొన్నది. రాష్ట్రాల పునర్విభజనంలో భాష, సంస్కృతి ప్రాతిపదికగా తీసుకోవాలని, రాష్ట్రాల్ని భాషా ప్రయుక్తంగా విభజించడానికి అత్యవసరంగా హయిద్రాబాద్ రాష్ట్రాన్ని విభజించాలని బొంబాయి, మధ్య ప్రదేశ్, హయిద్రాబాద్ రాష్ట్రాలలోని మరాఠీ మాట్లాడే ప్రాంతాలన్నిటినిచేర్చి సంయుక్త మహారాష్ట్రం ఏర్పాటుచేయాలని రాష్ట్రాల పునర్విభజన కమీషన్ కోరబడింది.

సమీప రాష్ట్రాలలో కన్నడ ప్రాంతాలు

వివరాల సేకరణకై మైసూరు ప్రభుత్వంచే కమిటీనియామకం

హయిద్రాబాదు, జూన్ 12

బెల్లోడి మంత్రివర్గంలో హోంమంత్రిగా పనిచేసిన శ్రీ ఎం. శేషాద్రి అధ్యక్షుడుగా మరినలుగురు సభ్యులతో మద్రాస్, కూర్గు, హయిద్రాబాదు రాష్ట్రాలలో కన్నడంమాట్లాడే ప్రాంతాల విషయమై తగిన వివరాలు సేకరించడానికిగాను మైసూరుప్రభుత్వం ఒక కమిటీని నియమించింది.

ఈ కమిటీ ఈవిషయమై త్వరలో హయిద్రాబాదువస్తుంది. విద్యావైద్య ప్రజారోగ్య పరిశ్రమలు, వవర్, సహజ సంపదలు రెవెన్యూ, వ్యయం, ఆస్థి అప్పులు, పంచవర్షప్రణాళిక మున్నగు అభివృద్ధి రంగాలలో హయిద్రాబాదు కన్నడ ప్రాంతాలఅభివృద్ధిని వారుపరిశీలిస్తారు. ఆర్థిక పరిపాలనారంగాలకు సంబంధించిన సమాచారాన్ని కూడ వారు సేకరిస్తారు.

ఈ కమిటీ తన పనిని నిర్వహించడంలో సాధ్యమయినంతగా తోడ్పడవలసిందిగా మైసూరు ముఖ్యమంత్రి హయిద్రాబాదుప్రభుత్వాన్ని కోరారు

ఈకమిటీ సభ్యులు వీరు:- రిట్టెడ్డు మైసూరు హైకోర్టుజడ్జి శ్రీ టి. సింగరావేలు మొదలియార్, మైసూరు విశ్వవిద్యాలయ వైస్-చాన్సలర్, శ్రీ వి.జి.జి. సాజా, బెంగుళూరు జిల్లాబోర్డు మాజీఅధ్యక్షుడు శ్రీ జి. ఆర్. నరవారెడ్డి; ఒ.వి. బసప్ప. (చిత్తల్‌దుర్గు).

జోసెఫ్ లానియల్ ప్రభుత్వ పతనం

ఇండియారాజీసూచన ఫ్రాన్సుకు నచ్చలేదు

తిరిగి పర్టిట్ పద్ధతి అమలునకు ఇండియా నిశ్చయించిందని శ్రీ ఆర్. కె. నెహ్రూ

న్యూఢిల్లీ, జూన్ 12

"ప్యారిస్ సంప్రదింపులు సాగుతుండగానే ఫ్రెంచిండియా అధికారులు దమనవిధానాన్ని అధికంచేశారు. పైగా వాతావరణం సుముఖంగా ఉంటేందుకు భారతప్రభుత్వం పర్మిట్ పద్ధతిని నడపించినా లాభములేకపోయింది. కావున ఇప్పుడు తిరిగి సింగిల్ జర్నవిసాపద్ధతిని తక్షణమే ప్రవేశపెట్టడానికి భారతప్రభుత్వంనిశ్చయించి ఆవిషయాన్ని ఫ్రెంచి ప్రభుత్వానికి తెలియబరిచింది." అని ప్యారిస్ సంప్రదింపుల్లో పాల్గొనివచ్చిన శ్రీ ఆర్. కె. నెహ్రూ నేడు విలేఖరులదోషిలో అన్నారు. సంప్రదింపులు విఫలించినప్పటికీ కొన్ని ప్రధాన సమస్యలపై అభికారదత్తత సాధ్యమయ్యే రీతిగా ఒడంబడిక కుదిరిందనీ స్థానాకాశికారులు రద్దుపరచిన ప్రాంతీయ వ్యవస్థలను తిరిగి పరిగణించడంపట్ల ఇండియాకోర్కె ఆమోదింపబడిందనీ శ్రీ నెహ్రూ తెలిపారు.

[illegible] న్యాయ, కోళాకారశాఖలను ఇండియా అధీనం చేయడానికి అంగీకరింపక, ఫ్రెంచి ప్రతినిధివర్గము సంప్రదింపులను ఆపివేస్తూ తర్వాత ఎప్పుడైనా ఢిల్లీలోనో మరెక్కడో సంప్రదింపులుసాగించవచ్చునని సూచించిందనీ, అయినా లేనిపోనిఆశలు ఫ్రెంచిండియా ప్రజలకు కల్పించడం ఇష్టములేక భారతప్రభుత్వం తిరిగి సంప్రదింపులుసాగేవిషయమై హామీఇవ్వజాలకపోతున్నదనీ, అయినా శాంతియుతంగా యీ సమస్య పరిష్కారానికే ప్రయత్నాలు జరుగుతాయనీ స్వయంగ్రామ స్వాతంత్ర్యం ప్రకటించిన కమ్యూనిస్టులేతరులు భారం ఇండియా స్వతంత్రించి తీసుకోవదనీ కాని యీ విషయములో పరిష్కారానికి ఫ్రాన్స్‌తో సంప్రదింపుల కొనసాగింపబడగలవనీ శ్రీ ఆర్. కె. నెహ్రూ పేర్కొన్నారు.

శ్రీ ఆర్. కె. నెహ్రూ ఇంకా ఇలాఅన్నారు:

"ఫ్రెంచిండియా పరిపాలనావ్యవహారమంతా పూర్తిగా ఇండియాకు అప్పగిస్తేతప్ప వీలులేదు. పోలీసుశాఖ పూర్తిగా ఇండియావశం కావాలి. ఫ్రెంచిండియాలో పరిస్థితులు తీవ్రతనుబట్టి యీ అభ్యర్థన బలపడుతున్నది. రిఫరెండము పెట్టాలన్నప్పటికీ పరిస్థితులు ప్రశాంతంగా ఉండాలి. రెండంవంతిది తీసుకోబడవచ్చునని తాను భావిస్తున్నాననీ పకీర్ స్వామి పిళ్లై తెలియబరిచారు.

ఇండియా రాజీనామా

త్వరలో ఢిల్లీలో ఫ్రెంచి ఇండియాసంప్రదింపులు

ప్యారిస్ నుండి తిరిగి వచ్చిన కరైకాల్ మేయర్ వివరణ

బొంబాయి, జూన్ 12

ఫ్రెంచిండియా సెటిల్మెంట్ల సమస్యను పరిష్కరించే నిమిత్తం తిరిగి సంప్రదింపులు కొనసాగించడానికి మరికొన్ని రోజుల్లో ఫ్రెంచి ప్రతినిధివర్గం ఢిల్లీకి రాబోతున్నదనీ నేడుప్యారిస్ నుండి ఇక్కడికి చేరిన కరైకాల్ మేయర్, ఫ్రెంచి సెనేటర్ ఆర్. ఎ. ఎస్. పకీర్ స్వామి పిళ్ళై ప్రకటించారు. ఆయనరెండునెలలుగా ప్యారిస్‌లోనే ఉన్నారు. ప్యారిస్‌లో తనను గృహనిర్బంధంలో ఉంచారన్న వార్త నాయన ఖండించారు. శ్రీ పిళ్ళై రేపు మద్రాసుమీదుగా పుదుచ్చేరికి బయలుదేరి వెళుతారు.

ఢిల్లీలో తిరిగి కొనసాగించబడే సంప్రదింపులవల్ల అన్ని పక్షాలకు అంగీకారయోగ్యమైన ఒడంబడిక కుదురగలదని ఆశిస్తున్నానని పరిష్కారం ఏ తీరున అవుతుందో ఇదమిత్థంగా చెప్పజాలన్నప్పటికీ చందనాగూర్‌లో జరిగినట్లుగా కాక మరోవిధంగా రిఫరెండంలో తీసుకోబడవచ్చునని తాను భావిస్తున్నాననీ పకీర్ స్వామి పిళ్లై తెలియబరిచారు.

విశ్వాసరాహిత్య తీర్మానం గెలుపు

అయినా ఫ్రెంచి ప్రధాని రాజీనామా ఇవ్వాల్సిన అవసరం లేని పరిస్థితి

పారిస్, జూన్ 12

ఫ్రెంచి ప్రధాని జోసెఫ్ లానియల్ ఆధిపత్యాననడుస్తున్న ఫ్రెంచి ప్రభుత్వం నేడు నేషనల్ అసెంబ్లీలో ఓటుకు పెట్టబడి విశ్వాస రాహిత్య తీర్మాన సందర్భంలో 306 ఓట్లు ప్రతికూలంగా 293 ఓట్లు అనుకూలంగా వచ్చి పతనమైంది.

ప్రధాని లానియల్ రాజీనామా ఇవ్వాలని చేయబడిన నినాదాల మధ్య నేషనల్ అసెంబ్లీ జి. ఎం. టి 12 గంటలకు నస్పెండ్ చేయబడింది. తిరిగి యీ సెషన్ 15 గంటలకు ప్రారంభమైంది.

ఫ్రెంచి రాజ్యాంగం ప్రకారం విశ్వాస రాహిత్య తీర్మానం గెలిచినప్పటికీ దాని బలం 314 ఓట్లకుకక్కువగా ఉన్నందున ప్రధాని రాజీనామా నివ్వ నక్కరలేదు- ఒకవేళ ఇచ్చినా రిపబ్లిక్ అధ్యక్షుడు నిరాకరించవచ్చు.

నేడు లానియల్ ప్రభుత్వంపై కమ్యూనిస్టులు, సోషలిస్టులు, డెమోక్రాటిక్ సోషల్ రిపబ్లికన్లు యానియన్ సెంట్రల్ వామపక్షంవారు మూడు విశ్వాసరాహిత్య తీర్మానాలు ప్రవేశపెట్టారు. [illegible] ఇండోచైనా చర్చలు [illegible] తీర్మానాన్ని ప్రస్తావించి లానియల్ [illegible] నిజంగా తీసుకంటే నేషనల్ అసెంబ్లీ జెనీవా చర్చలు కొనసాగిరాదని, ఎక్స్‌పెడిషనరీకోర్ రక్షణ చర్యలు తీసుకోరాదనీ, కోరినట్లేఅయిందంటూ తన మంత్రివర్గంపట్ల విశ్వాసం ప్రకటించాలని కోరాడు. అట్లాంటిక్ సంధిని లోనిపుచ్చ దలిచారా అని లానియల్ ప్రశ్నించగా సెంట్రల్ వామపక్షంలో ఎక్కువ మంది, దక్షిణ పక్ష డిప్యూటీలు కాదని సమాధానమిచ్చారు పోనీ ఆశియన్ మ్యూనిచ్ ఏర్పడాలని మీరు కోరుతున్నారా అని ప్రశ్నించగా దానికీ కాదన్నారు. ఇండోచైనా చర్చలు ఇంకా కొనసాగించడం ఫ్రెంచి ప్రభుత్వం కొరివితో తలగోకొన్నట్లే అవుతుంది గనుక దానికోక అంతం కలిగించడానికి తాను విశ్వాసాన్ని ప్రకటించాలని కోరుతున్నాననీ లానియల్ అన్నాడు. ఇండోచైనా వివాదం పరిష్కరించాలనిసోషలిస్టు తీర్మాన, కోరిన విషయం ప్రస్తావించి శాంతిస్థాపనకు ఫ్రెంచి ప్రభుత్వం వ్యతిరేకం కాదనీ వీటిన్నిటికీ శిక్ష నభయంతో బలపడుతున్నప్పుడు ఎక్స్‌పెడిషనరీకోర్ రక్షణకై తగు చర్యలు తీసుకోక తప్పదనీ లానియల్ సమాధాన మిచ్చాడు.

నిరుద్యోగ తీవ్రత

బరోడా, జూన్ 12

ఇక్కడ నిరుద్యోగం ఎంత ప్రబలంగా ఉందంటే విద్యావంతులు అనుభవజ్ఞులు నికృష్టపు పనులకు గడంగుతున్నారు. ఒక హోనర్సు పట్టభద్రుడు పిల్లలు ఆడుకొనే పరికరాలు తయారుచేసి అమ్ముతున్నాడు. మరో బి. కాం; ఎల్. ఎల్. బి పట్టభద్రుడు పటాష్ మున్నగు పండుగుండు సామగ్రి తయారుచేసి అమ్ముకుంటున్నాడు. రేషనింగ్ డిపార్టుమెంటు మాజీ ఉద్యోగి ఒకరు తినుబండారాలు అమ్ముకున్నాడు. (ఎఫ్-ఎపి-కె)

మద్యనిషేధం రద్దు కూడదు

డా॥ లోహియా అభిప్రాయం

సికింద్రాబాదు, జూన్ 12

"దొంగతనంగా మద్యనిషేధాన్ని ఉల్లంఘించడం జరుగుతున్నదని నిషేధాన్ని తొలగించడం మంచిదాన్ని సరిగా అమలుజరిగేట్లుచూడాలి." అని డా॥ రామమనోహర్ లోహియా నేడు బొంబాయి మీదుగా మద్రాసువెళ్ళుతూ బేగంపేట విమానాశ్రయంలో ఆగిన సందర్భములో అన్నారు. అసలు అశేష ప్రజానీకం త్రాగుడుకు వ్యతిరేకంగానే ఉందనీ ఇకముందు మద్యనిషేధం అమలుపరిచే రాష్ట్రాలు ముందుగా నే తమ వాతావరణాన్ని సృష్టించాలనీ ఆయనఅన్నారు.

ఆంధ్రలోగాని మధ్య ప్రదేశ్‌లోగాని ఏర్పాటైన మద్యనిషేధ పరిశీలక సంఘాలు మద్యనిషేధానికి వ్యతిరేకం కావనీ నిషేధం సరిగా అమలుజరుగనందున వారు దాన్ని తొలగించాలంటున్నారనీ అయినా ఒక తప్పు మరో తప్పుద్వారా సరికాదనీ లోహియా తెలిపారు. తిరుకొచ్చిలో కాంగ్రెస్ తనమద్దతును ఉపసంహరించుకుంటానని బెదిరిస్తున్నవిషయాన్ని ప్రస్తావించి యిలాంటి బెదిరింపులు కాంగ్రెస్‌కు కమ్యూనిస్టులకు సరదాగాఉన్నాయేమోగాని పి. ఎస్. పి. ఎవరి దయాదాక్షిణ్యాలతో పరిపాలన తిరుకొచ్చిలో నిర్వహించడంలేదని లోహియా అన్నారు.

లోహియా ఉదకమండలంలో ఒక వారంరోజు తిరుకొచ్చిలో వెళ్ళుతారు. స్థానిక పి. ఎస్. పి. ప్రముఖులాయినను కలిశారు. నేడు ఆంధ్ర పి. ఎస్. పి. నాయకుడు పి. వి. జి. రాజుకూడా యీ విమానంలో మద్రాసువెళ్ళారు.

భార్యగొంతుకోసి నందుకు మరణశిక్ష

బన్సీలాల్ పేట హత్యకేసులో తీర్పు

సికింద్రాబాద్, జూన్ 12

భార్య లింగమ్మఅను నామె మంగలికత్తితో గొంతుకోసి చంపిన నేరానికి యాదగిరిఅను కంపౌండరుకు సికింద్రాబాదుజిల్లా సెషన్సుజడ్జిమరణశిక్ష విధించారు.

ఈ హత్య గతసంవత్సరం బన్సీలాల్ పేటలో జరిగింది. నిందితుడు హత్యఅనంతరం స్వయంగా పోలీసులకు వశమయ్యాడు.

పర్యవేక్షకుల ఆవశ్యకత

సారస్వత పరిషత్తు కేంద్ర కార్యాలయ ప్రకటన

హయిద్రాబాద్, జూన్ 12

ఆంధ్ర సారస్వతపరిషత్తు ప్రధాన కార్యాలయంనుండి ఈదినవ ప్రకటన వెలువడినది.

ఆంధ్ర సారస్వతపరిషత్తు [illegible] 19,20 [illegible] జిల్లాలలోని పరీక్షా కేంద్రములకు [illegible] పర్యవేక్షకులు కావలసి [illegible] ఉపాధ్యాయులుగాని ఉన్నత [illegible] పొందుచున్న విద్యార్థులుగాని [illegible] దలచినచో జూన్ 15, తేదీలోగా వెళ్ళలకుంటలోని పరిషత్తు కార్యాలయానికు తమ పేరును వ్రాయింపగోరుచున్నారు. మరి తక్కిన వివరములు కార్యాలయములో తెలియకలవు.

భారతీయ రైల్వే ప్రతినిధి వర్గం

రష్యాలో నాలుగు వారాల పాటు పర్యటన

న్యూఢిల్లీ, జూన్ 12

సోవియెట్ రష్యా రైల్వే మంత్రిత్వశాఖ ఆహ్వానంపై భారతీయరైల్వే శాఖ ఉన్నతోద్యోగులతోకూడిన ఒక ప్రతినిధివర్గం జూన్ 20వ తేదీన విమానంలో రష్యాకు బయలుదేరుతున్నారు రష్యాలో రైల్వేరవాణా ఏర్పాటులను అక్కడ సాధించబడిన విజయాలను వారు పరిశీలిస్తారు. ఇండియన్ రైల్వే బోర్డు రవాణాసభ్యుడు శ్రీ ఎస్. ఎస్. వసిష్ఠు ఆ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహిస్తారు. రైల్వే బోర్డుకు చెందిన శ్రీ పి. సాహెబ్ జాయింటు డైరెక్టరు శ్రీ డి. శాండిల్యా ఆ ప్రతినిధి వర్గంలోని ఇతర సభ్యులు.

ఆ ప్రతినిధివర్గం జూన్ 20వ తేదీన ఎయిర్ ఇండియా విమానంలో బొంబాయినుంచి రోమ్‌కు బయలు దేరుతారు అక్కడినుంచి ఇటలీ, ఆస్ట్రియాలకుండా సోవియెట్‌రష్యాకు వెడతారు. వారు తమ తిరుగు ప్రయాణంలో స్వీడెన్, పశ్చిమ జర్మనీ, ఫ్రాన్సు, బ్రిటను, స్విట్జర్లాండులకు వెళ్ళి అక్కడి రైల్వేలను పరిశీలిస్తారు.

రాజపుత్రయువతి సహగమనం

ఝాన్సీ, జూన్ 12

ఇక్కడికి 60 మైళ్ళ దూరానగల ఒకగ్రామంలో 18 సంవత్సరాల రాజపుత్రయువతి తన 24 సంవత్సరాల భర్త శవంతోపాటు సహగమనం చేసింది. ఆ మెచితిపైకూర్చుండి - సజీవంగా దహనమైపోయిన సంఘటననుపేలాదజనం చుట్టుపక్కల గ్రామాల నుండివచ్చి కళ్ళారామాశారు.

పోలీసులు మామగారిని బావగార్లను అరెస్టుచేశారు.

పర్మిట్లు విధానంలో సడలింపు

ఫ్రెంచి స్థావరాలైన పాండిచ్చేరి, కరైకాల్, భారతదేశాల మధ్య రాకపోకలను ప్రమబద్ధం చేస్తూ భారత ప్రభుత్వం 1954 ఏప్రిల్ 19 తేదీన పర్మిట్‌పద్ధతిని ప్రవేశపెట్టింది. ఫ్రెంచి అధికారులచేత ఇవ్వబడిన గుర్తింపు పత్రాలపైన ఒక్క ప్రయాణపు అనుమతి సింగిల్ జర్నీ విసా ఇవ్వడానికి, పాండిచెరిలోని భారత రాయబారికి అధికారమీయబడింది. దొంగతనంగా ఎగుమతి దిగుమతులు చేయువారిని ఇతర అవాంఛనీయ వ్యక్తులను భారతదేశంలోకి ప్రవేశింపనియకుండా చేయడానికి మాత్రమే ఈ నిర్బంధం అమలులో పెట్టబడింది.

ఇకనుండి భారతరాయబారి కార్యాలయాలకు ప్రయాణపు అనుమతులు స్వతంత్రంగా జారీచేయవచ్చును.

సూడాన్‌కు ఇండియా ఉపాధ్యాయులు

న్యూఢిల్లీ, జూన్ 11

సూడాన్‌లోని సెకండరీ పాఠశాలలలోను బాలికల ట్రేయినింగ్ కళాశాలలోను ఉత్తర సూడాన్‌లోని బాలికల ఇంటర్ మీడియెట్ పాఠశాలలలోను పనిచేయడానికి ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు కావాలని సూడాన్ ప్రభుత్వం దగ్గరనుంచి ఢిల్లీకి సమాచారంచేరింది. ఈ సందర్భంలో ఇండియానుంచి అర్హులైనఅభ్యర్థులు పంపించిన దరఖాస్తులను గురించి సూడాన్ ప్రభుత్వం యోజించగలదు.

N. C. Z.
స్ప్రే ప్రోసెస్
స్కిమ్ మిల్క్
పౌడర్
శ్రేష్ఠతకు, మంచి ప్యాకింగుకు పేరు పడ్డది. ఇది జాడరణ్ జస్ట్ టబుల్ కంపెనీ వారి ఆధ్వర్యంలో తయారై ఆరోగ్యకరంగా, లాభకరంగా లభిస్తుంది. అతి సరసమైన ధరలకు అమ్మబడుతున్నది.
ఉత్పత్తిచేసేవారు:
నేషనల్ కోఆపరేటివ్ జూనియర్ సూపర్ సెంట్రల్ ఆమ్‌స్టర్‌డామ్ (హాలెండ్)
౧౦ ఫాక్టరీలను కంట్రోలుచేస్తూ పాలనుండి తయారయ్యే వస్తువులను సంవత్సరమునకు 88, 840 టన్నుల చొప్పున ఉత్పత్తి చేసే ప్రభుత్వానికి చెందిన సహకారసంస్థ.
N C Z
ఇండియాలో సోల్ సెల్లింగ్ ఏజంట్లు:
టి.టి.కృష్ణమాచారి అండ్ కో
మద్రాసు, బొంబాయి, కలకత్తా, ఢిల్లీ.

నపుంసకతైలం

అంగనరములు బలహీనత చెంది చిన్నదైన తిరిగి యథాప్రకారమై పూర్తి సౌఖ్యమును అనుభవించుటకు 48ఏండ్లు ప్రఖ్యాతిచెందిన గ్యారంటీ మందు. 1 సీసా రూ. 10/- అ. పి. పి. రూ. 1-4-0.

కావలసినవారు రు. 1/4 ముందుగా పంపేది.

డా॥రత్నంసన్సు మెడికల్ హాల్ లకడీకాపూల్, హైదరాబాదు-(ద)

సెంట్రల్ రైల్వే

వేలం నోటీసు

సుమారు 15000 ఖాళీ గోనె సంచులు 1954 జూన్ 28 వ తేదీ ఉ॥ 10-30 గం॥ రైల్వే గ్రెయిన్ షెడ్, చిలకలగూడ, సికింద్రాబాదు వద్ద వేలం వేయబడును.

వేలం షరతులు మరియు పూర్తి వివరములు అసిస్టెంట్ కంట్రోలర్, గ్రెయిన్‌షెడ్స్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాదు వారివద్దనుండి ఉచితముగా పొందవచ్చును.

గోలకొండపత్రిక

జయ సం॥ జ్యేష్ఠ శు॥ 12 ఆదివారం

వెనుకబడిన తరగతులు

ఇటీవల హైద్రాబాద్ నగరమందు జరిగిన మేరు మరియు ముదిరాజ మహాసభలు ఆ వర్గములవారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వము మరియు ప్రజల దృష్టికి తెస్తున్నవి. నేటి సమాజంలో ఒక వర్గము లేక తెగ వెనుకబడి ఉండుట, మిగతావి అభివృద్ధిలో నుండుట వాంఛనీయము కానందుననే ప్రజాప్రభుత్వము ఆర్థిక తదితర విధములయిన అసమానత్వములను రూపుమాపుటకు కుల, వర్గ, తత్వరహిత సమాజ నిర్మాణానికి కృషి చేయుచున్నది. ప్రభుత్వ కృషికి ప్రజానీకం నుండి ముఖ్యంగా వెనుకబడిన వర్గాలు మరియు తెగల నుండి ఉత్సాహ సహకారములు లభింపవలెను. ఆ విధముగా లభించిననే ప్రభుత్వము తన ఆశయమును త్వరలో పూర్తి చేసుకొనగలుగుటకు వీలు ఏర్పడగలదు.

కులాలు మరియు వర్గాలకు ప్రాతినిధ్యం వహించే సంస్థల ఉనికి ఈ కాలంలో వాంఛనీయమా కాదా అను విషయము వివాదాస్పదమైనది. కొన్ని పరిస్థితులందు ఇట్టి కుల సంస్థల ఉనికి ఏమాత్రం ఆక్షేపణీయం కాదు. ఆయా కులములు మరియు వర్గములందు జాగృతిని—సంచలనాన్ని కలిగించి, వాటి సమస్యల ప్రభుత్వముదృష్టికి తెచ్చుటకు ఈ సంస్థలు తోడ్పడగలవు. ప్రభుత్వము సమాజములోని అన్నికులములు మరియు వర్గముల అవసరములను సమస్యలను గుర్తెరిగి ఉండవలెను. ప్రత్యేకంగా వెనుకబడిఉన్న తెగల విషయమున శ్రద్ధ వహించడము అవసరమై ఉన్నది.

ఏ కారణమువల్లనైతేనేం కొన్ని వర్గాలు - తెగలు వెనుకబడి ఉండటమంటూ జరిగినది. ఈ వెనుకబడుట అను పదమునకు నిర్వచనమునివ్వవలసివస్తే ఆర్థికంగా మరియు విద్యావిషయకంగానేనని ప్రధానంగా పేర్కొనవలెను. వీరి యొక్క ఈ స్థితిని ఊతగాగొని ఇతర వర్గాలు వీరిని మరింత అణచి అధోగతిపాలు చేసిఉండవచ్చును. దేశం స్వాతంత్ర్యాన్ని పొంది ప్రజాప్రతినిధులు అధికారాన్ని చేపట్టిన తర్వాత సాంఘిక-ఆర్థిక అసమానత్వముల నిర్మూలన కుల వర్గ తత్వరహిత సమాజ స్థాపనకు కృషి జరుగుచున్నది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెనుకబడిన తరగతుల పరిస్థితులను బాగుచేసి సమాజంలోని మిగతావారి స్థాయిలోనికి తెచ్చుటకు పూనుకొనుచున్నవి.

భారతప్రభుత్వం వెనుకబడిన తరగతుల పరిస్థితుల విచారణకై కాకాకాలేల్కర్ అధ్యక్షతన ఒక కమిషన్‌ను వేసినది. ఆ కమిషన్ అన్ని రాష్ట్రాలను పర్యటించి ఈ వర్గాల పరిస్థితులను, ప్రభుత్వం వీటికి ఇవ్వదగు సహాయాన్ని విచారించి సిఫారసులు చేసినది. కేంద్రప్రభుత్వ విధానాన్ని అనుసరించి హయిదరాబాదు ప్రభుత్వం వెనుకబడిన తరగతుల అభివృద్ధికై ప్రత్యేకంగా కృషిచేయుచున్నది. విద్యావిషయకమైన స్కాలర్‌షిప్‌లు ఈ తరగతుల బాలురకు ఇవ్వబడుచున్నవి. గత సంవత్సరం ఈ స్కాలర్‌షిప్‌ల కొరకై 19 లక్షలు వినియోగింపబడినవి.

ప్రభుత్వం ఈ వెనుకబడిన తరగతులు మరియు వర్గాలకై ఎంతకాలము ఆర్థిక సహాయమునిచ్చుట సమంజసము? ఈ కుల సంస్థలు ప్రత్యేకతలను స్థిరపరుస్తూ వెనుకబడిన తత్వాన్ని శాశ్వతం చేయడానికి దోహదమిచ్చినయెడల వీటి వల్ల ఉపకారమునకు బదులు అపకారమే జరుగగలదు. అందువల్ల కుల, వర్గ, సంస్థలు సంకుచితత్వాన్ని చెంత రానీయకూడదు. శీఘ్రగతిన ఆయా వెనుకబడిన తరగతుల అభివృద్ధిని సాధించిన మిగతా సంఘముతో సమానస్థాయిలోనికి తెచ్చుటలో వీటి పని పూర్తి కావలెను.

పోలీస్ చర్య తరువాత రాష్ట్రమున కుల, వర్గతత్వములు అధికముగా వ్యాపించినవి. వాతావరణము కలుషితమై పోయినది. ఆశ్రిత పక్షపాతము—బంధుప్రీతి మొదలగు దుర్గుణములతోసాటు కుల, వర్గతత్వములుగూడా ప్రబలుతుండటంవల్ల అభివృద్ధి కుంటుపడిపోయి సమష్టి ప్రయోజనాలకు—శ్రేయస్సుకు భంగం వాటిల్లగల ప్రమాదము కలదు. ఈ విధముగా ప్రభుత్వముల ఆశయమగు కుల, వర్గతత్వరహిత సమాజ స్థాపనకు విఘాతము ఏర్పడగలదు.

ముదిరాజ మహాసభకు ప్రారంభోత్సవముచేస్తూ రాష్ట్ర విద్యాస్థానికస్వపరిపాలనాశాఖామంత్రి, ప్రత్యేకతలను స్థిరపరుస్తూ వెనుకబడిన తత్వాన్ని శాశ్వతం చేయరాదని ఇచ్చిన సూచన గమనార్హమైనది. ఎల్లకాలము ప్రభుత్వము నుండి సహాయాన్ని ఈ వర్గములు ఆపేక్షింపజాలవుకదా? ప్రభుత్వముకూడా ఆ విధముగా ఇవ్వలేదు. అందువల్ల ఈ కుల, వర్గ సంస్థలు తమ బాధ్యతల సక్రమముగా నిర్వహించి, ఆయా వర్గముల అభివృద్ధికై కృషి చేయవలెను. ఒక కులము లేక వర్గము వెనుకబడి ఉన్నదని తలచుట లేక అట్టి భావమును కలిగింపచేయుటకూడా సరికాదు. ఇట్టి సంస్థలు వర్గ లేక కుల విద్వేషములు సృష్టించుటకు దోహదమిచ్చునవిగా ఉండకూడదు.

మేరు మరియు ముదిరాజ సంఘములు ఈ వర్గములలో తగు చైతన్యమును కలిగించి, వాటి అభివృద్ధిని సాధించుటలో కృతకృత్యములవవలెనని మా ఆకాంక్ష.

పారిశుద్ధ్యమే ఆరోగ్యము

మన నిత్య జీవితమునందు ఆరోగ్యానికగల ప్రాముఖ్యము మరి చెప్పనక్కరలేదు. ఆరోగ్యమే మనకు జీవనాధారము. ప్రతిజాతులవారు జీవిత సంకల్పములు నెరవేర్చ కొనుటకుగాను ఆరోగ్యము ముఖ్యావసరము. ప్రాచీనకాలమునాటి మహాఋషులుకూడా శరీరారోగ్యమునకై కడుశ్రద్ధ వహించేవారు. ఈ కాలమునాటి ప్రజలు తాత్కాలిక సుఖములను బడయుటయే పరమావధియని తలంచు వారిసంఖ్య అధికమనవచ్చు.

ధర్మము అర్థము కామము మోక్షము అను చతుర్విధ పురుషార్థములను సంపాదించుటకు ఆరోగ్యమేమూలము అని 'ఆయుర్వేద శాస్త్రము' నందు చెప్పబడినది. గాన రోగములనురాకుండ కాపాడి జీవితమును చిరకాలమువరకు నిల్పినచో ధర్మార్థ కామమోక్షములను సంపాదించుటకు వీలుండును. కావున ప్రజలు ఆరోగ్యవంతులుగ నుండుటకు పరిశుభ్రత మిక్కిలి ప్రధానమైనది. భారతీయ నాగరికతకు ఆరోగ్యమునకు ముఖ్యమైన పునాది పరిశుభ్రత.

వ్యాధులు రాకుండ కాపాడుకొను చర్యలలో మొట్టమొదటిది దేహ పరిశుభ్రత విషక్రిములు ఒకరినుండి మరొకరికి వ్యాపింపకుండుటకై దేహ పారిశుద్ధ్యము అవసరము కొందరు మాత్రముపైకి శుభ్రముగా కన్పించునట్లుగానే ప్రవర్తింతురుకాని మాలిన్యము వలన ఆపదలకు గురియగుచుండురని మనము జ్ఞప్తియందుంచుకొనవలయును ప్రజారోగ్యమును అభివృద్ధి పరచుటకు ప్రతివారును ప్రయత్నించ వలయును. ప్రజారోగ్యము చక్కగ నుండుటకు నీరు, మంచిగాలి ఆహారము శుభ్రముగా నుండునట్లు చూడవలయును. ఈ ప్రయత్నములు ప్రతివారుచేయుటకుహక్కు కలదు. ముఖ్యంగా ఆరోగ్యము లేలు పనివారలకు గ్రామసంస్థలు పౌర సంస్థలు బోధించు చుండవలయును ఇట్టి సంస్థలకు ప్రజలు అనేక విధములతోడ్పడవలయును. ప్రజలు తిరుగురోడ్లను శుభ్రముగా నుంచవలెను రోడ్ల పక్కల గాని యితర శుభ్రముగానుండు స్థలములయందుగాని మలమూత్రములు విసర్జించుటకూడదు. నివాస గృహముల సమీపమునందు మురికి నీరు నిలువయుండరాదు మురికినీరు నిలువయున్నచో ఆనారోగ్యకరము అట్టి మురికినీటి గుంటలలో దోమలు గ్రుడ్లుపెట్టి వ్యాపించి (మలేరియా) అను చలి జ్వరములు మొదలగు వ్యాధులు కలుగుచుండును. గుంటలయందు కిరసనాయిల్, ఫినాయిల్ లేగా డి.డి.టిని చల్లవలయును. అందుగల క్రిములన్ని నాశనమగును. మన ఆరోగ్యముకొరకు మనయింటిని శుభ్రముగా నుంచుకొనవలయును ప్రక్క యింటి వారికి కూడ ఆరోగ్య మార్గాలను జెప్పుచుండవలయును. నీటిబావులు, చెరువులు శుభ్రముగా నుంచుకొనవలయును త్రాగే నీటియందు మురికిలేకుండ చూడవలయును మురికి గల నీరు త్రాగుచుండుటచే అంటు వ్యాధులు కలుగుచుండును కనుక మంచి నీటిని మురికిచేయక శుభ్రముగా నుంచుటకు గ్రామ ప్రజలు బాధ్యతవహించి యుండవలెను. ఇండ్లలోనికి ధారాళముగా గాలి వీచుటకు తగిన ఏర్పాట్లుచేసుకొనవలయును కావలసినంత గాలి యుండుటకు తగినన్ని కిటికీలు వుండవలయును.

ఇండ్లలోనికి గాలియొకటియేకాదు సూర్యరశ్మికూడ బాగుగా ప్రవేశించునట్లు ఏర్పాటు చేయవలయును. సూర్యరశ్మి యొక్కువగా ప్రసరించు ఇండ్లలో ఆరోగ్యవంతులుగా నుందురు. సూర్యరశ్మివలన మన శరీరమునందుగ సూక్ష్మక్రిములు నశించిపోవును సూర్యరశ్మి ముఖ్యావసరమైయుండును. సూర్యరశ్మి రాని ఇండ్లలో నివసించు వారికి క్షయ వ్యాధి చిన్నవారికి ఎముకల వ్యాధులు మొదలగు వ్యాధులు కలుగునని 'ఆయుర్వేద శాస్త్రజ్ఞులు' చెప్పిన మాట నూటికి నూరుపాళ్ళు నిజమున వచ్చును. సూర్యకిరణములు మన ఆరోగ్యమునకెంతయో అవసరమైనవి. ఈ విధముగ ప్రజల ఆరోగ్యము శరీర శుభ్రతమొదలగునవి మనపై ఆధారపడి యుండును అందుకే పాశ్చాత్యులు మన ప్రభుత్వంకంటె ఎక్కువ ధనము ఆరోగ్యం కోసం ఖర్చుపెడుతారు వాళ్ళు ఆరోగ్యం కొంటారు తిండి గుడ్డ కంటె ఆరోగ్యానికి ఎక్కువ డబ్బు కర్చు చేస్తారు అజాగ్రత్త అపరిశుభ్రతవలన నే తుయవ్యాధి ప్రబలి సంవత్సరమున ఎన్ని లక్షలజనం మనదేశములో చనిపోవువారి సంఖ్యే తెలియదు. మనకు దైవానుగ్రహము వలన ఆరోగ్యంగా వుంటే భయపడవలసిన అవసరముండదని నా అభిప్రాయము.

చక్కని పరిష్కారం!

మెదక్, జూన్ 12

తనకు తన భార్యకు మధ్యగల వివాదాన్ని పరిష్కరించుమని బాలరెడ్డి అను నతడు మెదక్‌కు చెందిన రాజరెడ్డి అను వాని వద్దకు వెళ్ళగా అతడు ఆమెను పెళ్ళి చేసుకొన్నాడని జిల్లా మెదక్ పోలీసులకు ఒక ఫిర్యాదు చేయబడింది.

బాలరెడ్డి అతని భార్య కొంత కాలంగా కొన్ని వివాదాలను కలిగి ఉన్నారని ఆ వివాద పరిష్కారానికై రాజరెడ్డి వద్దకు వెళ్ళారని తెలుస్తున్నది. రాజరెడ్డి ఈ భార్యాభర్తల మధ్యగల వివాదాన్ని పరిష్కరించే బదులు బాలరెడ్డి భార్యను ఆకర్షించి వివాహంచేసుకొన్నాడు. బాలరెడ్డి మాత్రం ఈ అవమానానికి పిచ్చివాడై రోడ్లపై తిరుగుతున్నాడు. ఈ సందర్భంలో బాలరెడ్డి బంధువులు ఒక ఫిర్యాదుచేస్తూ రాజరెడ్డికి యింకవరకే యిద్దరు భార్యలు ఉన్నట్లుకూడ పేర్కొన్నారు.

మార్కస్సుకోతి!

జోడ్‌పూర్, జూన్ 12

ఒకరివద్ద గల వాటిని అందరూ సమానంగా అనుభవించాలనే మార్క్సు సిద్ధాంతం ఒక్క మానవులలోనేగాక కోతులచే కూడా ఆచరించబడిన విచిత్ర సంఘటన నేడిక్కడ వినవచ్చింది.

ఇక్కడకు సమీపంలో గల ఒక రాజస్థాన్ పట్టణంలో కొన్ని కోతులు ఒకరిక్షావాణిని ఎదుర్కొని అతనిని గాయపరిచినవి. రిక్షావారు మిఠాయితో పాటు ఒక రెస్టారెంటు నుండి వస్తున్నారట చాలా ఆకలిగా కనిపించే ఒక కోతి కొంత మిఠాయి యిమ్మని అభ్యర్థించింది. కోతి అన్ని విధాలప్రతిమాలుకుంది. కాని రిక్షావాడు విన లేదు. కోపోద్రిక్తమైనకోతి ఆవుడు మరికొన్ని కోతులను తీసుకొనివచ్చి దయలేని ఆరిక్షా వారిపై దాడిచేసింది.

(ఎఫ్.పి.జె.)

పర్గి దేశ్‌ముఖ్ హత్య

హైద్రాబాద్, జూన్ 12

పర్గి (మహబూబ్‌నగర్ జిల్లా) కు చెందిన వెంకటరెడ్డి దేశ్‌ముఖ్‌ను ఎవరో కొందరు హత్యచేశారని ఇక్కడికి చేరిన వార్తలవల్ల తెలియుచున్నది. బాపిరెడ్డి (వాడి) కొలన్న నుల్లన్న (తాపూర్) అను ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు.

వెంకటరెడ్డిని హత్యచేసి పారిపోవుచున్నవారిని గ్రామ ప్రజలు తరిమివట్టుకొన్నారు. వీరికి గ్రామప్రజలు గట్టిగ దేహశుద్ధిచేసిన కారణంగా గాయాల చికిత్సకై వీరు ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి గొనిరాబడ్డారు.

పగ సాధించుకొనేందుకై ఎవరో పట్టుపడిన వారిని హత్యకై నియమించినట్లు అనుమానించ బడుతున్నది.

పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఆసుపత్రులలో డాక్టర్ల అవినీతి

నివారించడానికి హ్యూమనిస్టు పార్టీచే సత్యాగ్రహం

హైద్రాబాద్, జూన్ 12

ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలోను ఎర్రగడ్డ క్షయఆసుపత్రిలోను పెరిగిపోతున్న అవినీతిని వివరిస్తూ ఎ. జి. హ్యూమనిస్టుపార్టీ కేంద్రప్రభుత్వ ఆరోగ్యశాఖా మంత్రిణి శ్రీమతి రాజకుమారి అమృత కౌర్‌కు ఒక మెమోరాండం పంపించారు. ఈ ఆసుపత్రులలోని డాక్టర్లు తదితరులు రోగులు వారి బంధువులపట్ల చాల అమానుషంగా ప్రవర్తిస్తున్నారని ఆ మెమోరాండంలో పేర్కొనబడింది. ఈ అవినీతి నిర్మూలనకు జూన్ 22వ తేదీనుండి సత్యాగ్రహం చేయడానికి పార్టీ నిర్ణయించినట్లు ఈ విషయమై హయిద్రాబాద్ ప్రభుత్వం శ్రద్ధవహించనందున స్వయంగా శ్రద్ధవహించ వలసిందిగా కేంద్ర మంత్రిణి కోరబడింది.

గుజరాత్ నృత్య సంగీత కళా సంపద

—డాక్టర్ డి. జి. వ్యాస్

గుజరాత్ లలితకళలకు, సంగీతానికి సంస్కృతి సంప్రదాయాలకు పుట్టిల్లని ప్రాచీన గ్రంథాలలో పేర్కొనబడింది. సంగీత, సాహిత్య లలితకళలలో గుజరాత్ ఆనాడే ఒక విశిష్ట స్థానాన్ని అలంకరించినట్లు ఆగ్రంథాలలో స్పష్టంగా పేర్కొనబడింది. వివిధకళాశాలలో విభిన్న నామాలతో పిలువబడిన వారి చరిత్రను అంది నంతవరకూ గుజరాత్ ఈరంగాలలో తన విశిష్టతను నిలబెట్టుకొన్నది. అక్కడి ప్రజాజీవితం కవిత్వంతోను సంగీతంతోను, కళకలాడుతూ వుంటుంది. అతి మారుమూల ప్రాంతాలలోని ప్రజలకు సైతం నృత్యసంగీతాదికళలు చెన్నతో చెట్టిన విద్యలుగా కన్పిస్తాయి, కర్షకులు కార్మికులు, వానికులు పనిపాటులుచేసుకొనేటప్పుడు హాయిగా పాటులుపాడుకుంటూ పనిచేస్తారు. తీరికసమయాలలో కమ్మగా సంగీతం పాడుకొంటూ ఆనందంతో కాలాన్ని గడుపుతారు. నిజానికి వారి మాటలు, చేష్టలుచూస్తే సంగీత, నృత్యకళాకోవిదులవలె కనిపిస్తారు.

గుజరాతీ ప్రజలకు సంగీతం, నృత్యం దండిపాళం పర్యంగా వస్తున్న సొత్తు ప్రతినిత్యం వివిధ వేళలలో పాడడానికి అనేక ప్రత్యేకమైన పాటలున్నాయి. వివిధ ఋతువులలోను పాడే గీతాలు ప్రత్యేకంగా వున్నాయి. మత సంబంధమైన పండగలు, ఇతరవేడుకలు జరిపేటప్పుడు పాడే పాటలు ప్రత్యేకముగావున్నాయి. యువకులకు స్త్రీలకు సంగీతంమీద మక్కువ ఎక్కువ ఇంచుమించుగా నూటికి నూరుమందికీ సంగీతం వచ్చునంటే అతిశయోక్తి కాదు. స్త్రీలు ఇండ్లలో పాటలు పాడుకుంటూ పనిపాటలుచేసుకొంటారు. నీళ్ళుతెచ్చుకునేటప్పుడు బిందెలు చంకనపెట్టుకొని పాటలు పాడుకుంటూ వస్తారు. ఇవేగాక లాలి పాటలు పాలింపాటలు వేరేవున్నాయి. వాటికిప్రత్యేకమైన తాళం లయ వున్నాయి. వాటిలో ప్రత్యేకమైన మాధుర్యమున్నది.

అసలు గుజరాత్‌లోను, కచ్, సౌరాష్ట్రాలలోను సంప్రదాయాలన్నీ ఒకటే అయినా ఒక్కొక్క ప్రాంతానికి సంగీత, నృత్య, లలితకళలలో కొన్ని ప్రత్యేకతలున్నాయి. అచ్చటి స్త్రీ, పురుషులు పాడేపాటలయొక్క వరుసలును తాళాలును జాగ్రత్తగా పరిశీలిస్తే శాస్త్రీయ సంగీతానికి సన్నిహితంగా కన్పిస్తాయి.

పండిట్ నెహ్రూకు కానుక

న్యూఢిల్లీ, జూన్ 12

తొమ్మిదినంవత్సరాల క్రిందట అంటే 1946లో పండిత జవహర్‌లాల్ నెహ్రూ ఆల్‌మోరా జిల్లా జైలులో రాజకీయఖైదీగా వుండగా ఆయనజైలు ఆవరణలో ఒక రేగుమొక్కను పాతిపెట్టారు.

తిర్వాత కొలదికాలానికే నెహ్రూ జైలునుంచివిడుదలచేయబడ్డారు. భారతస్వాతంత్ర్యం సిద్ధించడంవల్ల కలిగిన ఆనందోత్సాహాలలోను, పరిపాలనా విషయాలలో గురుతర బాధ్యతలను నిర్వహించడంలోను ఆయన నిమగ్నులయినందున ఆ రేగుచెట్టు సంగతిఆయన మార్చిగామరచిపోయారు.

నేడు శ్రీనెహ్రూకు ఆల్‌మోరా జిల్లా జైలు సూపరింటెండెంటు వద్ద నుంచి రేగుపండ్లపార్సెలువచ్చింది. అవి నెహ్రూజీ బందీగాఉన్నప్పుడు ఆజైలు ఆవరణలో నాటిన రేగుచెట్టు మొక్క తొలిఫలాలు జైలుసిబ్బంది ఆ మొక్క నుజాగ్రత్తగా పెంచడంవల్ల ఈనాడు అది ఒకమంచిచెట్టుఅయింది.

ఆపార్సెలుతోపాటు ఆ జైలు సూపరింటెండెంటు వ్రాసిన లేఖలో ఈవిధముగావున్నది. "మీరు ఆనాడు నాటిన రేగుమొక్క ఈనాడుమంచిచెట్టు అయినది. దానిని అందరూ అతిపవిత్రమైనదిగా భావించి అత్యంత శ్రద్ధాభక్తులతో దానిని చూస్తున్నారు. తొలిసారిగాఆచెట్టుకు కాసినఫలాలను మీకు కానుకగాపంపుతున్నాను. వాటిని మీరుఆనందోత్సాహంతో స్వీకరించి మీ ఆశీర్వచనాలను పంపుతారని ఆశిస్తున్నాము.',

ఇండియా అటవీ సంపద

అమెరికా ఆదనపు సహాయం

వాషింగ్టన్, జూన్ 12

ఇండియాలో అటవీ పరిశోధనకై ఇండియా-అమెరికా సాంకేతిక సహాయక కార్యక్రమంక్రింద సహాయం యొక్కువచేయబడిందని, ఈ కారణంగా ఇండియాలో 1,60,000 చదరపు మైళ్ళ మేరవెట్లపెంపకం జరుగుతుందనీ అమెరికా విదేశ సహాయ శాఖవారు నిన్న ప్రకటించారు.

డెహరాడూన్‌లోని అటవీ పరిశోధనాలయానికి 85,000 డాలర్లవిలువగల పరిశోధనసామగ్రి అదనంగా ఇవ్వబడుతుందనికూడా వీరుప్రకటించారు. ఈ పరిశోధనాలయ నిర్వహణకుగాను ఇండియాప్రభుత్వం 1,50,000 రూపాయలు (సుమారు 31,500 డాలర్లు) మంజూరుచేసింది.

ఈపరిశోధనాలయానికి అమెరికా ఇంతకుపూర్వము 3,14,000 డాలర్లు మంజూరుచేసింది.

డెహరాడూన్‌లోని అటవీ పరిశోధనాలయం సుమారు 86 సంవత్సరాలకు పూర్వము స్థాపించబడింది. అటవీపరిశోధనలను తయారుచేయడానికి ఈ సంస్థ ముఖ్యంగా కృషి చేస్తున్నది. భారతీయులేగాక, ఆసియాలోని ఇంకా అనేక దేశాలవారు కూడా ఇక్కడకువచ్చి ప్రత్యేక శిక్షణపొందుతున్నారు. ఇటీవల ఇటువంటి శిక్షణనివ్వడం ఐక్యరాజ్యసమితి ఆహార వ్యవసాయ సంస్థవారి సహకారముతో జరుగుతు ఉన్నది.

పార్లమెంటు సభ్యుల పర్యటన

హయిద్రాబాద్, జూన్ 12

శ్రీమతి సావిత్రీదేవి నిగం నాయకత్వంలో కొందరు కాంగ్రెసు పార్లమెంటుసభ్యులు రెండువారాల దక్షిణ భారత పరిశీలనాపర్యటన సందర్భంలో జూన్ 15 వ తేదీన హయిద్రాబాద్ వస్తున్నారు. ప్రజల స్థితిగతులు తెలుసుకొని అభివృద్ధిప్రాజక్టుల పురోగతిని వారు పరిశీలిస్తారు. వారుకొన్నిముఖ్య ప్రదేశాలను కూడా సందర్శిస్తారు. జూన్ 17 వ తేదీన వారు రాయిచూరు గుంటకల్, హాస్పేట్, తుంగభద్ర ప్రాజక్టుల పర్యటనకు వెళ్ళుతారు. హయిద్రాబాద్‌లో రైల్వే వర్క్‌షాపులు సందర్శిస్తారు.

ఈజట్టు 19 వ తేదీనుండి మైసూరు రాష్ట్రంలో కూడ పర్యటిస్తుంది. తరువాత 27 వ తేదీన ఉదకమండలం వెళ్ళుతుంది.

పార్లమెంటుసభ్యులజట్టు దక్షిణ దేశంలో పర్యటించడం ఇదేప్రథమం.

ప్రతి పార్లమెంటు సభ్యునికి దేశమంతా పర్యటించి ప్రజాజీవనాన్ని స్వయంగా తెలుసుకోడానికి ఉచిత అఖిలభారత రైల్వేపాస్ మంజూరు కావడం పాఠకులకు విదితమే.

అమెరికా లో ఉద్యోగుల సంఖ్య

మరివిదులక్షల పెరుగుదల

వాషింగ్టన్, జూన్ 12

ఏప్రిల్ నెల మధ్యకాలాన్నుంచి మే నెల మధ్యకాలంలోపల అమెరికాలో ఉద్యోగుల ంఖ్య 5,21,000 పెరిగిందనీ, నిరుద్యోగులసంఖ్య 1,60,000 తరిగిందనీ, వాణిజ్యకార్మిక శాఖలవారు తెలియజేశారు. వసంతకాలపు చివరి రోజులలో అమెరికాలో మామూలుగా వ్యవసాయపు పనులు, తదితరమైన పనులు ఎక్కువగా వుంటూవుంటాయి. మే నెల మధ్యకాలంలో ఉద్యోగుల సంఖ్య హెచ్చుతగ్గు నిరుద్యోగులసంఖ్య తగ్గడం ఈవిషయాన్నే సూచిస్తున్నది.

అమెరికా నౌకాదళం

కొత్తరకం జెట్రావిమానం

లాస్ ఏంజలిస్, జూన్ 12

ఒక్కరుకూర్చొనడానికి వీలయిన జెట్ విమానాన్ని ఒకదానిని అమెరికా నౌకాదళంవారు కొత్తగా తయారుచేశారు. ఇది అమెరికన్ జెట్‌యుద్ధ విమానాలలోకెల్లా అతిచిన్నది. అతి తేలికయినది అని అంటున్నారు. ఈ విమానానికి స్కైహాక్ అని పేరు పెట్టారు. 'స్కైహాక్' అంటే ఆకాశములో ఎగిరే డేగఅని అర్థం చెప్పవచ్చు. అయితే దీనికెక్కల మధ్య దూరం 30 అడుగులు, పొడవు 40అడుగులుమాత్రమే. ఈ విమానం గంటకు 600 మైళ్ళ వేగములో ప్రయాణము చేయగలదు ఇటువంటిశక్తి గల ఇతర విమానాలతో పోల్చితే ఈ విమానంసైజు వాటిలో నగంమాత్రమే.

గోలకొండ గ్రంథాలయం

హైద్రాబాద్ కౌలుదారీ వ్యవసాయ భూముల చట్టం

రచయిత: శ్రీదేవులపల్లి వెంకటేశ్వరరావు (తెలంగాణ రైతుసంఘఉపాధ్యక్షుడు) ప్రచురణ: తెలంగాణ రైతు సంఘం, నారాయణగూడ, హైద్రాబాద్-ద. వెల తెలియదు.

హైద్రాబాద్ కౌలుదారీ మరియు వ్యవసాయభూముల చట్టాన్ని మొదటి సారిగా 1950 జూన్ 19 తేదీన ప్రభుత్వం అమల్లోకి తేవడం, 1951 లో రెండుసార్లు ఈచట్టంసవరించబడటం, 1952లో కాంగ్రెసుప్రభుత్వం వచ్చిన తరువాత ఒక ఆర్డినెన్సు జారీచేయడం 1954లో ప్రభుత్వం మరికొన్ని ముఖ్య సవరణలు చేయడం. మున్నగువాటి వివరాలు, చట్టంద్వారా రైతాంగానికి దొరికిన హక్కులు ఈ పుస్తకంలో వివరించబడినవి. భూస్వాముల పీడన, కౌలుదారుల దుర్భరపరిస్థితి, హయిద్రాబాద్ ప్రభుత్వ భూసంస్కరణలు కౌలుదారీ వ్యవసాయభూముల చట్టంలోని ముఖ్యాంశాలు, సాధారణ మరియ రక్షిత కౌలుదారుల హక్కులు, భూమిఅమ్మకం కొనుగోలుపై నిర్బంధాలు, గరిష్ఠ కమతంకన్న మించిన భూస్వాముల భూమి పంపకం, కమతాల ఏకీకరణ, సహకార వ్యవసాయ క్షేత్రాలు, ల్యాండు కమీషన్, భూస్వాధీనం పొందడానికి తీసుకోవలసిన చర్యలు మున్నగు అధ్యాయాలలో 52 పేజీలలో వీటిని వివరించిన రచయిత 1954లో ప్రభుత్వంతెచ్చిన సవరణలతోకూడ కౌలుదారీ చట్టం భూస్వామ్య విధానాన్ని రద్దుచేయడంలో గాని ఎట్టినష్టపరిహారంలేకుండా దున్నేవానికే భూమినివ్వడానికిగాని కౌలు భారాన్ని పూర్తిగా తగ్గించడానికిగాని తోడ్పడటం లేదని, భూస్వాములకు స్వంతసాగుకు, అమ్ముకోడానికి అన్ని సౌకర్యాలు కలిగిస్తున్నదని, రైతాంగ జీవితం సౌఖ్యవంతం కావడానికి అవకాశంలేదని పేర్కొని "ఒక పైపున చట్టంద్వారా లభించిన స్వల్పమైన అవకాశాలను ఉపయోగించుకొంటూ, చట్టంలో ప్రధానమార్పులను తీసుకరావటానికి పెద్దఎత్తున కృషిచేయవలసి ఉంటుంది. తక్షణ పరిష్కారాలు ఆవిష్కరించడానికి, కౌలు భారాన్ని తగ్గించడానికి ఆందోళన చేయవలసి వుంటుంది' అని రచయిత కమ్యూనిస్టు దృక్పథంతో రైతులకు కర్తవ్యబోధ చేస్తున్నారు.

నేటి లోకం

వారపత్రిక. సంపాదకులు శ్రీమతి ఎన్. పుష్పహనుమంతరావు వెల 1అణా. సంవత్సరచందా 1-8-0 కార్యాలయం జె. 151 రాంగోపాల్ పేట (నల్లగుట్ట) సికింద్రాబాద్-ద. "నీది నిజాయితీకి కంకణంకట్టుకున్న ఏకైక ఉజ్వల వార్తా పత్రిక" అని పేర్కొనబడిన ఈపత్రిక తొలి సంచికలో "ఆయుర్వేద వైద్యంలో ఇంజక్షన్ విధ



అజీర్ణము, గుండెమంట, లేక పైత్యమువల్ల బాధపడుతుంటే, తక్షణ మెరయుచు పొంగు ఈనోస్ ఫ్రూట్ సాల్ట్ ఒక గ్లాసు నీరు పుచ్చుకోండి. దానికిగల ఆమ్ల వ్యతిరేక గుణము కడుపులోని "భారపు అనుభవమును" త్వరగా తగ్గించి మీరు ఉత్సాహంగా, సంతోషంగా ఉండులలో సహకరించును. ఈనోస్ కారేయమును మందముగా ఉండకుండునట్లుచేసి మీ మలాశయమును క్రమ స్థితిలో నుంచును. ఈనోస్ వేసింది జీవిత ఆనందమును అనుభవించుడు.

ఈనోస్ 'ఫ్రూట్ సాల్ట్'

మిక్కిలిగా ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉండుట కొరకు గుణము చిరకాలముండునట్లు తీసాలో అమ్మబడును.
"ఈనో" మరియు "ఫ్రూట్ సాల్ట్" అను మాటలు రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కులు

ENO. 3169

హైద్రాబాదు యొక్క ఉత్తమ కంటిఅద్దములు చేయనిపుణులు.

గొప్పనైన కంటి అద్దములు

సుఖవహ, శ్రోత్రకళపు యంత్రములతో, శ్రోత్ర పైన్సు పద్ధతిన సిద్ధము చేయబడును. మరియు రకరకాల స్టాక్‌లో సిద్ధముగా ఉండును

ఆప్టికల్ హౌసెస్

అబిడ్ బిల్డింగ్, హైద్రాబాదు.

MIN

నేటి రాత్రి నేటి రాత్రి

5 వ వారం

బసంత్ పిక్చర్స్ వారి

అలిబాబ

మరియు

నలుబది దొంగలు

తారలు:- షకీల, మహిపాల్, బి. యం. వ్యాస్.

స్టేట్ టాకీస్ నయాపూల్. దిల్షాద్ టాకీస్ హయిద్రాబాదు.

నేడు 3 ఆటలు:- 3-30, 6-30, 9-30 Koll.

గ్రామవార్తలు

వర్తక సంఘ ఉపాధ్యక్షుని ఆకస్మిక మరణం

ఖమ్మంమెట్టు, జూన్ 12

ఈ నెల 7 వ తేదీ ఉదయం గం 6 లకు వర్తక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ సోముల వాసుదేవుగారు గూడ్సు బండి క్రిందరాగా, ఆకస్మికముగా మరణించారు. కీర్తిశేషులు వాసుగారు శాంతమూర్తులు, నిరాడంబరులు గత 15 సంవత్సరములనుండి వీరు వర్తక సంఘమునకు చేసిన సేవ అపారము. వీరు పెక్కు ప్రజాహిత కార్యములను ప్రోత్సహించి నడిపించినారు. వీరి మరణవార్త విననితోడనే మార్కెటు మూసివేయబడినది. వర్తక వ్యాపారములు నిలిపివేయబడినవి. మిల్లులు కట్టివేయబడినవి. జగ్గయ్యపేట, విజయవాడనుండి వారిబంధుజనులు రాగానే 2గంటలకు అబాలగోపాలం శవంవెంట ఊరేగింపుగా బయలుదేరి శవదహనం జరిపించారు. ఆప్తజనమే గాక, గ్రామమంతా కన్నీరు కార్చినది.

వీరివయస్సు 55 సంవత్సరములు, వృద్ధజనని, సోదరులు, భార్యాపిల్లలు దుఃఖసముద్రములోనున్నారు.

ఈరోజు సాయంకాలం గం.5లకు వర్తకసంఘ నూతన భవనమునందు శ్రీ రాయపుడి రంగయ్యగారి అధ్యక్షతన ఈసందర్భముగా సంతాపసభ జరిగింది. మిల్లు, కమీషన్ బట్టలు మొదలగు వ్యాపారస్తులు, సమావేశములోపాల్గొన్నారు. కొందరు వారినిగురించి అశ్రుతర్పణం, గేయరూపములో రచించి చదివినారు. వర్తకసంఘ కార్యదర్శి శ్రీ గెల్లాకేశవరావుగారు, మద్దిపిచ్చయ్య ప్రభృతులు కీర్తిశేషులనుగురించిమాట్లాడినారు. వారి కుటుంబమునకు అధ్యక్షులు వర్తకసంఘపక్షమున, సంతాప తీర్మానాన్ని ప్రతిపాదించిన తరువాత ఆమోదించటం జరిగింది."

ఆత్మహత్య

టేక్కాల్, జూన్ 12

టేక్కాల్ గ్రామంలో తమ్ములరాములనే 24 సంవత్సరముల వయస్సుగల వాడు ఈమధ్యన త్రాడుతో ఉరిపెట్టుకొని ఆత్మహత్య చేసుకొన్నాడు.

ఇతడు ఉరిపెట్టుకొన్న కారణా లేవీకూ తెలియరాలేదు.

ఇతడు ఆత్మహత్య చేసుకొని ఎన్ని రోజులాయెనో, కాని 7-6-54 తేది సాయంత్రం శవము దుర్వాసన ఇంటి మండి వచ్చినది. దీనిపై ప్రజలు చూచి పోలీసువారికి తెలిపినారు. పోలీసు నారుపంచనామచేసి పోస్టు మార్టం కొరకు పంపినారు.

మీకు తెలియునా!

న్యూఢిల్లీ, జూన్ 12

ఇండియాలో నీరు చొరనిదుస్తులు (వాటర్ ప్రూఫ్ ఫేబ్రిక్స్) 1952 వ సంవత్సరంలో 12 లక్షల 29 వేలగజాలు ఉత్పత్తి చేయబడ్డాయి. ఆసంఖ్య 1953 లో 20 లక్షల 17 వేలగజాలకు పెరిగింది.

ఇండియాలో వేసవిలో అత్యధికోష్ణం (112 డిగ్రీలు) బికనీరులోని శ్రీ గంగానగర్ లోవుంటుంది. శీతకాలంలో అల్పోష్ణం (49 డిగ్రీలు) కాశ్మీరులోని డ్రాస్‌లో వుంటుంది.

క్రిందటి సంవత్సరం ఆఖరుకి ఇండియాలో 97,408 ఉత్తరాలు వేసే పెట్టెలు (లెటర్ బాక్సెస్) వున్నాయి.

1953-54 వ సంవత్సరంలో ఇండియా ప్రభుత్వానికి కస్టమ్సు (ఎగుమతి దిగుమతి సుంకాల) వల్ల 155,69,49000 రూపాయలు ఆదాయం వచ్చింది.

1953-54 వ సంవత్సరంలో ఇండియాలో 76,646,000 ఎకరాలలో వరి సాగుచేయబడింది. 1952-53 వ సంవత్సరంలో 74,206,000 ఎకరాలలో వరి సాగుచేయబడింది.

1954 మార్చి ఆఖరుకు ఇండియా రైల్వేలలో 303 ధాన్యం విక్రయశాలలున్నాయి. అవి 1953-54 వ సంవత్సరంలో 10,25,82,000 రూపాయల వ్యాపారాన్ని చేశాయి.

క్షయవ్యాధులకు గృహచికిత్స

డాక్టర్ డి. హనుమంతరావు గారిలా ప్రకటిస్తున్నారు.

క్షయ వ్యాధులకు క్షయ ఆసుపత్రులలో వసతి లేనివారలకు గృహములలోనే చికిత్సచేయుటకు ప్రజారోగ్య శాఖవారు యీమధ్యనే ఏర్పాటుచేయబడిన సంగతి మనందరికి తెలుసు. ముఖ్యంగా సికింద్రాబాదునగరమందు ఒకే యీనాటు పనిచేస్తుంది. క్షయవ్యాధులుగల వారి గృహములకు వెళ్ళి అక్కడనే వారికి చికిత్సచేయుటకు వైద్యశాఖవారు తగినపర్పాట్లు చేసినామని అవసరమైతే ఎక్సరే, వగైరా పరీక్ష చేయుడకు వ్యాధులుగలవారిని ఆసుపత్రులకు తీసుకొనిపోవుటకు కూడా తగిన సౌకర్యాలుచేయబడినవని పరీక్ష ఫలితాల వివరముల ననుసరించి చికిత్స చేస్తారని ప్రభుత్వ ప్రజారోగ్యశాఖ ప్రకటించిన విధానమును యీనాటు క్షయగృహచికిత్స శాఖ నిర్వహించటంలేదు. ముఖ్యంగా మనదేశంలో గల వైద్యశాలలద్వారా తగినన్ని వ్యాధులకు వైద్యసేవ అందచేయడం సాధ్యంకాకుండా ఉన్నదిఉన్న వాటి యందైనను తగిన వైద్యసేవ జరుగడం లేదు. యీనాటు శాఖలలో చికిత్స పొందలేక ఆధోగతిపాలౌతున్నారు. క్షయ ఒక ఘోరమైనవ్యాధి. మానవ శరీరాన్ని మానవ జీవితాన్ని చిత్రవధ చేసి చాలా కాలంపీడించి క్షీణింపచేస్తుంది. ఒక శరీరాన్నే కాదు ఆస్థిని డబ్బును కూడా నాశనంచేస్తుంది. ఒక ఇంట్లో ఒకనికి వచ్చిందంటే ఆకుటుంబంలోని వారంతా ఆరోగతి పొందుతారు: మందులకోసం వైద్యులకోసం దేశదేశాలు తిరగడం డబ్బుఖర్చుపెట్టుకోవడం చాలకపోతే పొలాలు భూములు ఇళ్ళు అమ్ముకోవడం చివరకు నయంకాక మృత్యువుకు బలికావడం మనంచూస్తునే యున్నాము. మనదేశంలో సంవత్సరానికి సుమారు 15 లక్షలమంది ప్రాణాలు బలియగుచున్నాయి. యిటువంటి ఘోరమైన భయంకర క్షయవ్యాధిని నిర్మూలించుటకు ప్రభుత్వంతగినంత శ్రద్ధవహించిన అధికారులు మాత్రం అశ్రద్ధతోనే చికిత్సచేసి చేయనట్లుగానే యున్నది.

సికింద్రాబాదులో గల శాఖవారు రోగులకు "థర్మామెటర్" తెచ్చుకొని దినం టెంపరేచర్ చూచి వ్రాసి వారంరోజులతర్వాతవచ్చినచూస్తామని గాని లేదా యెరగడ్డకుపోయి ఎక్సరే తీయించక రమ్మని రయిస్రోసాకులుచెప్పి పంపడం వ్యాధిగలవారు అక్కడక్కడ తిరిగి నిరాశజెంది వ్యాధివృద్ధి పొందుటకు యివేమార్గాలని తలంచవచ్చును.

ప్రభుత్వ వైద్యశాఖ తగిన శ్రద్ధ తీసుకొని యిటువంటి పనులు జరుగకుండ క్రమశిక్షణతో మెదిలేటట్లుచూస్తారని థర్మామెటర్ తెచ్చుకొనే పద్ధతి లేకుండ వెంటనే తగినంత బందోబస్తు చేయగలరని మనవిచేయుచున్నాను.

ఉస్మానియా వైద్య కళాశాల

హయిద్రాబాద్, జూన్ 12

హయిద్రాబాదు ఉస్మానియా వైద్యకళాశాల 1954 జూన్ 16 వ తేదీన తెరవబడుతుంది.

యం.బి.బి.యస్. మొదటిసంవత్సరం తరగతిలో చేరదలుచుకొన్నవారు అప్జల్‌గంజిలోని ఉస్మానియా వైద్యకళాశాల కార్యాలయంలో ఉదయం 10-30 గంటలు మొదలుమధ్యాహ్నం 3 గంటలవరకు ప్రతి 1 కి కట్టారు 4 అణాలచొప్పున చెల్లించి దరఖాస్తు ఫారాలను పొందవలెను. దరఖాస్తులు చేరుటకు ఆఖరుతేదీ 1954 జూన్ 30. ఇంటర్ లేక బి.యస్.సి. పరీక్షలలో నూటికి 45 వంతులు మార్కులు పొందిన ముల్కీ అభ్యర్థులుమాత్రమే దరఖాస్తుపెట్టుకోవలెను.

వారఫలాలు

శ్రీ మదాచార్య రఘునాథ చక్రవర్తి

13-6-54 ఆదివారం నుంచి, 19-6-54 శనివారం వరకు

గ్రహస్థితి:- రవి, 13, 14 తేదీల వరకు, వృషభంలో తదుపరి మిథునములో గురు, బుధ, కేతువులు మిథునంలో, శుక్రుడు- కర్కాటకంలో, శని తులలో, కుజ-రాహువులు ధనుస్సులో చంద్రుడు తులా, వృశ్చిక, ధను-మకర రాశులలోనూ సంచరించెదరు.

మేషం:—

అశ్విని, భరణి కృత్తిక 1 పాదము.

ఈ రాశివారికి 13,14 తేదీలవరకు ఉండే మనోభీతి 15 నుండి తొలగిపోతుంది. తదుపరి సంపత్ప్రదమయిన కాలము, శుభ సౌఖ్యములు ఉంటవి. అయితే వ్యయంమాత్రం ఇనుమడించి యుంటుంది. ఆయాసం, సంతాపము ఉంటవి. మైవారి మండలింపు రూపమయిన ఆపద కలుగవచ్చు. 13, 19 తేదీలుమంచివి. అశ్వినివారికి సాహిత్య వినోదము, 13 న బంధుదర్శనము, ఇష్టమిత్రి గోష్ఠి, భరణివారికి లాభమును మించిన వ్యయము, 16 బంధుదర్శనము 17 ఇష్టమిత్ర గోష్ఠి- కృత్తికవారికి ఆకస్మాత్తుగా ధనవ్యయము.

వృషభం:—

కృత్తిక 2,3,4 పా, రోహిణి, మృగశిర 1,2 పా.

15 నుంచి ఒక విధమయిన భయం యేర్పడుతుంది. పొరబాట్లుచేస్తారు. సౌఖ్యము, కార్యలాభం, ధనలాభం యథాప్రకారం ఉంటవి. వ్యయము మూలకంగా దిగులు, ప్రయాణవలన దుఃఖం కలుగుతవి. 14-15 తేదీలు మంచివి. రోహిణివారికి అప్రయత్న ధనలాభం, 13 శుభదాయకము, 17 బంధుదర్శనము, మృగశిరవారికి ప్రాణమిత్రులతో వైరం, 13 బంధుదర్శనం, 18 ఇష్టమిత్రగోష్ఠి.

మిథునం:—

మృగశిర 3,4 పా, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పా.

ఈ రాశివారికి 13,19 తేదీలు తప్ప మిగతాఅన్నిటిలోఖర్చులూమంచివే. దుబారా వ్యయం. 15 తరువాత స్థానచలనం కలుగవచ్చును. తిప్పుట-నిర్బంధము తప్పవు. భాగ్యప్రదమయిన కాలం. కలహభయం, క్లేశములుంటవి. ఆర్ద్రవారికి వైద్యము, జ్యోతిషము, వర్తకము మున్నగువాటివలన ధనలాభం 14.19 లలో ఇష్టమిత్రగోష్ఠి పునర్వసువారికి యాత్రా ప్రయాణము, బంధుదర్శనము.

కర్కాటకం:—

పునర్వసు 4, పా. పుష్యమి, ఆశ్లేష

15 నుంచి వ్యయంపెరిగి పోతుంది. ఆరోగ్యము కుదుటపడుతుంది. కాని అనారోగ్యభయం కల్పదు. ధనలాభం, సుఖం ఉన్నా క్లేశములతోభరింపవలసి యుంటుంది. మనస్సుకు సంతాపము ఉంటుంది. 17-18 తేదీలు మంచివి. పుష్యమివారికి ఆకస్మాత్తుగా రాజనన్మానము, 15 న బంధుమిత్రగోష్ఠి- ఆశ్లేషవారికి ప్రియలేఖాగమనము. 15 బంధుదర్శనం, ఇష్టమిత్ర గోష్ఠి.

సింహం:

మఘ, పుబ్బ ఉత్తర 1 పా.

ఐశ్వర్య ప్రదమయిన కాలం. ధనలాభం, సంతోషం, సుఖం, కార్యజయము, ఆరోగ్యం, సంపదఇవన్నీ ఉంటవి. కాని మోసపుపనులుచేయుటవలన హానికలుగవచ్చు. 13,14 తేదీలు మంచివి. మఘవారికి చిత్రవస్త్రాభరణప్రాప్తులు కలుగును. బంధుదర్శనం రహస్యమిత్ర సమాగమము. పుబ్బవారికి ప్రయత్నంతో కార్యసాధనం 15 న బంధు దర్శనం, 17 ఇష్టమిత్రప్రాప్తి- ఉత్తరవారికి మోసపుపనులు చేయుటలో ఆసక్తి- 14 న బంధుదర్శనము. 18 న అభీష్టమిత్రసల్లాపం.

కన్య:—

ఉత్తర 2,3,4 పా. హస్త, చిత్త 1,2,3 పా.

శత్రువులు నశించిపోయినా శత్రుభీతి, కలహాళంకతప్పవు. హానిసూచనలున్నవి, ధననాశనం; వ్యయం రెండూ దండింపక అవుతవి. 14,15 తేదీలు మంచివి. హస్తవారికి ఆత్మబంధు విరోధం. 13 ఇష్టమిత్ర వినోదము 17 బంధుదర్శనము; చిత్తవారికి వృథావైరం. మనస్సుకు అధైర్యము; 12 న బంధుదర్శనము. 18 ఇష్టమిత్ర గోష్ఠి.

తుల:—

చిత్త 3 4 పాదములు; స్వాతి విశాఖ 1;2;3 పా.

ధనలాభం సౌఖ్యం రెండూఉంటవి. కాని కలహము, తద్ద్వారా అవమానము పొందే ఆపదఉంటవి. కలపెట్టిన పనులకు విఘ్నములు కలుగుతవి. దానివల్ల దీనావస్థ పొందుతారు. 17,18 తేదీలు మంచివి. స్వాతివారికి ధన విషయమై ప్రయత్నం, అన్వస్థత 11,19 తేదీలలో అభీష్టమిత్ర సమాగమము- విశాఖవారికి ధనలాభం. 19 బంధు దర్శనము.

వృశ్చికం:—

విశాఖ 4 పా, అనూరాధ, జ్యేష్ఠ

దుబారా వ్యయం. మనోవ్యాధి. అనారోగ్యం, కలహములు, దుఃఖము హాని- ఇట్టి అరిష్టములున్నవి. కాని స్త్రీలాభం, తద్ద్వారానష్టం సమకూడుట. ఇట్లున్నను సౌజన్యం విడువరు. 19 వ తేదీ మంచిది. అనూరాధ వారికి యత్నించిన కార్యదక్షత్వము, 15 బంధు-మిత్రగోష్ఠి. జ్యేష్ఠవారికి యత్నించిన కార్యం సాధించుట. 15 బంధుదర్శనము. 16 న ఇష్టమిత్ర సమావేశం.

ధనుస్సు:—

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదము.

ఆరోగ్యం బాగానే ఉంటుంది. కాని 15 నుంచి మనోవ్యాధి. ఖేదం, భయము, వ్యసనము కలుగగలవు. ఆశించిన లాభం పొందగలుగుతారు. దుబారావ్యయము ఉంటుంది. 17,18 తేదీలు మంచివి. మూలవారికి నూతన స్త్రీ దర్శనం- 16 న బంధుదర్శనము స్త్రీ గోష్ఠి పూర్వాషాఢవారికి పాపకార్య ప్రయత్నం, 16 న బంధుదర్శనము, 17 స్త్రీ సమాగమము, ఉత్తరాషాఢ వారికి మిత్రులవలన మోసం పొందుట. 17 స్త్రీ సంయోగము.

మకరం:—

ఉత్తరాషాఢ 2,3,4 పా. శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.

విరోధములు సంప్రాప్తమగుట- హాని, సంతాపం, క్లేశము, వ్యసనము- మనస్సు చంచలముగానుండుట, దుఃఖము ఇవి కలుగును. కాని 15 నుండి శత్రువులు నశించిపోతారు. ఆభరణప్రాప్తి, సంతోషం కలుగగలవు 13, 14, 15 తేదీలు మంచివి. శ్రవణంవారికి స్త్రీలతో తగవులువచ్చును. 13, ఇష్టమిత్రి సాంగత్యము- 17 బంధు దర్శనము- ధనిష్ఠవారికి అనవసర ప్రసంగములు- 13 బంధు దర్శనము.

కుంభం:—

ధనిష్ఠ 3,4 పా, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పా.

సంతానంవలన మనోవ్యాకులత్వం క్లేశము, చిత్త చాంచల్యము, ఉండికూడా దారిద్ర్యము అనుభవించుట. 13,14 తేదీలలో లోకులదృష్టిలోచులకనగుట. కలుగును. కాని కార్యజయము, సంపల్లాభము, కలిగితీరును. 14,15 తేదీలు మంచివి. శతభిషము వారికి ఈరోజుయందు మనస్తాపము. అస్వస్థత- 14,19 లలో వినోదగోష్ఠి పూర్వాభాద్రవారికి గొప్ప వారితో స్నేహం. 19 న బంధుదర్శనం.

మీనం:—

పూర్వాభాద్ర 4 పా- ఉత్తరాభాద్ర రేవతి.

విరోధం, ధననాశనం, దుఃఖము, దుబారావ్యయం ఇవి కలుగును. 15 నుంచి లోకులదృష్టిలో తేలికయగుటహానియుసంభవించును. కాని శుభప్రదమయిన కాలం. 17,18 తేదీలు మంచివి. ఉత్తరాభాద్రవారికి పుణ్యకార్యములుచేయుట- 15 బంధుమిత్రగోష్ఠి- రేవతి వారికి వ్యాపారాదిఉద్యోగములలో అధిక ధన లాభము. 15 న బంధుదర్శనము- 16 న ఇష్టమిత్రి సమావేశము.

ఇండియా, స్వీడెన్‌లు

వాణిజ్యం పెంపుదల

ఇండియా స్వీడెన్ దేశాలకు 1954 వ సంవత్సరానికి అవసరమైన దిగుమతులను పేర్కొంటూ కొన్ని షెడ్యూలులు ఇండియా- స్వీడెన్ వాణిజ్య ఒడంబడిక పత్రాలకు చేర్చబడ్డాయి. ఇండియా ప్రభుత్వం తరఫున వాణిజ్య పారిశ్రామిక కార్యదర్శి శ్రీ హెచ్. వి. ఆర్. అయ్యంగార్, ఇండియాలోని స్వీడెన్ ప్రభుత్వ ప్రతినిధి హెర్ విజ్కమన్ జూన్ 8వ తేదీన న్యూఢిల్లీలో ఈవిషయానికి సంబంధించిన పత్రాలను ఒకరికొకరు అందచేసుకొన్నారు.

1954 వ సంవత్సరంలో ఇండియా నుంచి స్వీడెన్‌కు ఎగుమతి చేయబడగల వస్తువులు, నూలువస్త్రాలు, సిల్కులు, శాలువలు, చీరెలు,రగ్గులు, కొబ్బరి పీచు వస్తువులు సాపు చేయబడిన తోళ్ళు, సుగంధద్రవ్యాలు, కాఫీ, టీ, పొగాకు, నట్టెలు, సిగరెట్లు, ముడిదూది భారతీయ పీలుల్లు మొదలైనవి.

స్వీడెన్‌నుంచి ఈ క్రింది వస్తువులు ఇండియాకు ఎగుమతి చేయడానికి సిద్ధంగా వున్నాయి. పాలడబ్బాలు, స్టెయిన్‌లెస్‌స్టీల్, బాల్ బేరింగ్సు, న్యూస్‌ప్రింటు, డిసిల్ ఇంజన్లు, యంత్రసామగ్రి, వ్యవసాయ పనిముట్లు కాగితం మొదలైనవి.

వాయవ్య ఇండియా

సాధారణ వర్షపాతం

న్యూఢిల్లీ, జూన్ 12

ఇండియాలో 1954 జూన్ నుంచి సెప్టెంబరు వరకూ సామాన్యమైన లేక కొంచెం ఎక్కువ వర్షాలు పడతాయని వాయవ్య ఇండియాలో మాత్రం వర్షపాతం సామాన్యంగావుంటుందనీ వాతావరణ పరిశీలనా కార్యాలయం వారు ప్రకటించారు.

గుజరాత్, సౌరాష్ట్ర, కచ్, కొంకణ్, దక్కను, మధ్యప్రదేశ్, హయిద్రాబాద్, కోస్తా ఆంధ్రదేశాలలో వర్షపాతం మామూలుకంటే నూటికి నూటఒక్కవంతులు ఎక్కువగావుండే అవకాశాలు నాలుగింట ఒకవంతు కన్పిస్తున్నది.

ఉత్తర ప్రదేశ్ వాయవ్య ప్రాంతములోను, పంజాబ్, పెప్సు, ఢిల్లీ, రాజస్థాన్‌లలో నూటికి 91 వంతులు ఎక్కువగావుండే నూచనలు వాల్గింట ఒక వంతు కన్పిస్తున్నవి.

ప్రకాశ్ పిక్చర్స్ వారి

"బాలానందం"

(తెలుగు)

బడికి పొయ్యే పిల్లలు నటించిన మూడు చిత్రమైన కథలు.
మీ కుటుంబములో ప్రతి వ్యక్తి చూడవలసిన చిత్రం.

మీ అభిమాన థియేటర్లలో త్వరలో విడుదల.

[చమ్రియా రిలీజ్]

క్రిక్కిరిసిన ప్రజావాహినులతో 2 వ వారం

రాయల్ ... క్రిష్ణ హైద్రాబాదు (హిందీ) 3-30, 6-30, 9-30 Koll

మనోహర (తెలుగు)

ప్యారడైస్ ఎయిర్ కండిషన్ సికింద్రాబాదు (తెలుగు) 2-30, 6-15, 9-45 Koll

పూర్ణ రిలీజ్.



నేటి రాత్రి సంయుక్త 4 వ వారం నేటి రాత్రి

అందమైన గేవాకలర్‌లో.

పి. యన్. ఫిలిమ్స్ వారి

'ది ప్రిజనర్ ఆఫ్ గోల్కొండ'

తారలు:- బిసారాయ్, ప్రేమ్‌నాత్, హీరాలాల్, రాజేంద్రనాత్, ఓంప్రకాశ్.

ప్రభాత్ హయిద్రాబాదు. మినర్వా సికింద్రాబాదు.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గంటలకు.

ఆల్ ఇండియా ఫిలిమ్స్ కార్పొరేషన్ రిలీజ్.

టెండరు నోటీసు

గవర్నమెంటు ఆఫ్ ఇండియా
మినిస్ట్రీ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్

టెండరు నెం. 12815/54/EI- 12
తే/ 4-6-54

1954 సం॥ ఆగస్టు 1 వ తేదీ నుండి ఒక సంవత్సరము వరకు హైద్రాబాదు, వరంగల్, గుల్బర్గాలలో సెంట్రల్ స్టోరేజ్ గోదాముల వద్ద ఆహారధాన్యములు, పిండి, గానె లేక ట్వయిన్ బేలులు, యింకా యితర వస్తువులు రవాణా చేయుటకు లేక లేబర్ కంట్రాక్టర్స్ నియమించుటకుగాను టెండర్లు కావలెను. టెండర్లు హైద్రాబాదు, వరంగల్, గుల్బర్గా జిల్లాలకు ప్రత్యేకించి పంపుతూ హైద్రాబాదు నాంపల్లి స్టేషన్ రోడ్‌లో కర్వాంకర్ భవనములో డిప్యూటి డైరెక్టరు (ఆహారము) సెంట్రల్ స్టోరేజ్ వారికి 25-6-1954 తేది సాయంత్రం 4-0 గం॥ చేరునట్లు పంపవలెను. టెండర్లు వారి కార్యాలయములో 26-6-1953 తేది ఉదయం 11-0 గంటలకు తెరువబడును. టెండరుదార్లు గాని లేక వారిచే నియమింపబడిన ప్రతినిధులుగాని టెండర్లు తెరుచు సమయమందు హాజరు కావచ్చును. టెండరు ఫారములు (బదిలీ చేయకూడనివి) ఆహార డిప్యూటి డైరెక్టరు హైద్రాబాదు వారినుండి ప్రతి టెండరు ఫారముకు, రు. 5/- లు (వాపసు యివ్వబడదు) గవర్నమెంటు ట్రెజరీలో గాని లేక ఇంపీరియల్ బ్యాంకులో గాని 87 క్యాపిటల్ ఔట్‌లే- అక్లాసిఫైడ్‌రిసిట్స్- ఐటెమ్స్ ఎడ్ జస్టబుల్ బైడిప్యూటి అకౌంటెంట్ జనరల్ (ఫుడ్ అండ్ రీహాబిలిటేషన్) న్యూఢిల్లీ" జమ కట్టిన చలాన్‌తో దరఖాస్తు పెట్టుకొనిన పొందగలరు.

రీజినల్ డైరెక్టర్
(ఆహారము)
సదరన్‌రీజియన్, హైద్రాబాద్.

ది బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్

అధికారమివ్వబడిన పెట్టుబడి రూ.	2,40,00,000
జారీచేయబడి, చందా వేయబడిన పెట్టుబడి	2,00,00,000
పిలువబడిన మరియు చెల్లించబడిన పెట్టుబడి	1,00,00,000
రిజర్వ్‌నిధులు	1,28,00,000

స్థాపితం: 1908.
హెడ్ ఆఫీసు: బరోడా

కరెంటు మరియు సేవింగ్స్ బ్యాంక్ ఖాతాలు తెరువబడును. కొద్ది కాలపు డిపాజిట్లు మరియు ఫిక్స్‌డ్ డిపాజిట్లు దరఖాస్తుమీద తెలుపబడిన రేట్లతో అంగీకరింపబడును. నమ్మకము మరియు గ్యారంటీగల షేర్లు సెక్యూరిటీల మీద అప్పులు యివ్వబడును.

షేర్లు సెక్యూరిటీలుకొని అమ్ముటకు అంగీకరించి వాటిమీద వడ్డీ వసూలు చేయబడును. వస్తువులు భద్రముగా కాపాడుటకు అంగీకరింపబడును.

సేఫ్ డిపాజిట్ లాకర్లు కలవు.

అమలుజరిపి నమ్మకముగా ఒప్పగించు భారము వహింతును.

పి. యన్. మెహతా, మేనేజింగ్ ఏజంటు, హైదరాబాదు-(ద) | మేత్యూ యస్. డిసౌజా, జనరల్ మేనేజరు.

A. A.

సౌత్ బాబు నిర్మించిన గొప్ప చిత్రం.

యస్. బి. ప్రొడక్షన్స్ వారి
'యోధ'

తారలు: ఉషాకిరణ్, అభిభట్టాచార్య, సునంద, సంజు.
దర్శకత్వం: నిరంజన్‌హిందీ.
సంగీతము: రాజేశ్ చటర్జీ.

రాబోవు మాస్టు:
లిబర్టి
హైదరాబాదు.
నేటిరాత్రి: "ఔలాద్"

కథానిక

జందెములేని బ్రాహ్మణుడు

[గత సంచిక తరువాయి]

నీలాంబరుడు ఆ నాడలోకల్లా పరపతి గల వ్యక్తి. చిన్నతనంలోనే "మిలటరీ"లో చేరి, నలువది సంవత్సరాలు ఉద్యోగం చేసి, యీమధ్యనే పించిను పుచ్చుకున్నాడు. అతను తన నలువది సంవత్సరముల విశేష యాత్రలో అనేక అనుభవాలతోపాటు, డబ్బు కూడా అపరిమితంగా సంపాదించినాడు. ఇప్పుడతని వయస్సు సుమారు అరవైవరకు వుంటుంది. ఇతనికి గంగాధరుడొక్కడే కుమారుడు. కాబట్టి యెంతో ప్రాణప్రదంగా చూచుకునేవాడు. గంగాధరుడు పోయిన సంవత్సరమే, బి. ఏ. పూర్తి చేసి గవర్నమెంటు ఉద్యోగంలో చేరినాడు.

శ్రీహరి, గంగాధరులిద్దరూ, బాల్యస్నేహితులు. శ్రీ హరి తన తాతగారి వూరివాడే కాబట్టి, చిన్నతనంనుండి గంగాధరునకు శ్రీహరికి మంచి స్నేహం కుదిరింది.

బాల్యమున విడిపోయిన స్నేహితులు యింతకాలానికి యవ్వనుడైన తరువాత కలుసుకున్నారు కాని గంగాధర్, బి. ఏ. గ్రాడ్యుయేట్, శ్రీహరి 'మిడిల్-ఫేల్ గ్రాడ్యుయేట్. ఒక్కొక్కప్పుడు గంగాధరునితో మాట్లాడ్డ వలేనంటే నే శ్రీహరికి భయము, సిగ్గు. రెండూ ఆవరించేవి. విద్యాధికుడు, యెక్కడ తప్పుపోతే ఎగతాళిచేస్తాడో అని. కాని, గంగాధరుడటువంటివాడు కాడు. అతని విద్యకు తోడు, అతనికి పుట్టుకతోడనే అలవడిన సద్గుణసంపత్తి యెంతోవన్నె తెచ్చింది. గర్వము ఈర్ష్య, అనునవి అతనిలో బొత్తిగా కనపడవు.

ప్రొద్దటినుండి, వెతికి, అతికష్టం మీద, శ్రీ హరిని పిల్చుకొచ్చేసరికి, అంతా వడుకున్నారు. తలుపుమాత్రం మరగా వేసియున్నది. లోపల ప్రవేశించి' లైటు వెలిగించినాడు. తమ్ముడ్ని అన్నం మూటపెట్టి వుంది. ఇద్దరు మిత్రులు భోజనానంతరం పడుకొన్నారు.

కాని గంగాధరుడుమాత్రం రాత్రంతా నిదురపట్టలేదు. పొద్దుటలోగంటన్నరసేపు శ్రీహరి చెప్పిన మాటలతో అతని హృదయంలో తుఫాను లేచింది. బుర్రలో వేయిరైళ్లుపరిగెత్తినట్టయింది. ఆలోచించడం ప్రారంభించినాడు. శ్రీహరి చెప్పిందంతా వాస్తవమే నమకున్నాడు గంగాధర్. "కేవలం అతనేమి ప్యాసవలేదు కదా! అంతకే యిప్పుడొచ్చిన చిక్కులా!'

'ఏ మబ్బాయి! స్కూలుయిమలు ప్యాసుకాకేనాకి మరెంతవరకు చదువుకోవాలట!"

—'గ్రహణంవరకు చదువుకున్నానండి, ఆ తరువాత చదువుకోలేక పోయినాను. ఆ మధ్యనే, మా, యిన గారు, గతించిపోవడం, తగిన సహాయం లేకపోవడంవల్ల, చదువు మానుకోవలసి వచ్చింది యిప్పటికి, యిద్దరి విడిచి మూడు సంవత్సరాలైంది. దొక్కడా వుద్యోగం లభించక, కాలు కాలిన పిల్లివలె తిరుగుతున్నాను."

"అరరే!! యింత కాలం నుండి, ఉట్టిగనే, ఉద్యోగం కోసం తిరిగేదానికన్న, చదువుకుంటే, యీపాటికి స్కూల్ ఫయినలు ప్యాసయేవాడవే! మూడు సంవత్సరాలు వృధాగా గడిపివేసినావు. ఇప్పుడు నీ వయస్సెంత?"

—'మెన్నటికే యిరవైలో పడిందండీ! చదువుకోవాలంటే మాత్రం పూర్తిగా అవుతుందేమండి బాబుగారూ! యెంత సహాయం వుంటే, చదువు సాగుతుంది! సరేగా, ఒకపూట గడిస్తే యేడు గడిచినట్టు జీవిస్తున్న నాకు, చదువెటుల వీలవుతుంది. 'దినగండం నూరేళ్ళ ఆయుస్సు'వలె వుంది నా జీవితం."

—'అది నిజమే కావచ్చు, మొదలు పెడితే, యేదో విధంగా సాగిపోయేదే! యే స్నేహితుల దగ్గరనో, తెలిసిన వాళ్ళ దగ్గరనో, 'చదువుకుంటువున్నా' నంటే, యేదోకొంత సహాయం లభించేదికూడా."

—"ఇప్పటికి యేదో తమలాంటి వాళ్ళు వుండబట్టి యింతకాలంవరకు ఆదరించినారు, యింకా వాళ్ళమీదే భారంవేస్తే యేం బాగుంటుంది. నే నింతవరకే, యెంతో మందికి ఋణపడియున్నాను. ఇంకా యెందుకు."

ప్రొత్తిగా వుంది. బాగా కష్టపడి శ్రద్ధతో మనస్సుతో చదివితేగాని ప్యాసవుతాడు. చదువుతున్నాడుకూడా. ఈ విధంగా, ఆరుమాసాలుగడిచేవరకు తాను కొంత స్థిమితపడి కొంత డబ్బు కూడా, నిలువ చేసుకున్నాడు. ఇంటికి కూడా కొంతడబ్బు పంపేవాడు పరీక్షలు దగ్గరబడుటచే రాత్రింబవళ్ళు కష్టపడి చదివి యేదోవిధంగా మిడిల్ స్కూలు పరీక్ష ప్యాసయేసరికి, భగేంద్రుడు ఇంద్ర లోకం జయించినట్లయింది శ్రీహరికి.

ఈమధ్య శ్రీహరి సిగరెట్టు కాల్చడం చాలావరకు తగ్గించివేసినాడు స్వయంగా వార్తాపత్రికలు, పుస్తకాలు, కొనుక్కొని, సెలవుల్లో బాగా చదువుకునేవాడు. యీ విధంగా అతని నిత్య జీవితంలో సంపాదించే అనుభవాలకు (గ్రంథపఠనము, వార్తాపత్రికావలోకనము చాలావరకు తోడ్పడ్డాయి.

అయాచితంగా లభించిన సహాయం వలనైతేనేమి బాల్యస్నేహితుడూ విద్యావికుడునూ అగు గంగాధర్ యొక్క సహవాసంవలనైతే నేమి శ్రీహరి విద్యాభివృద్ధికి, అన్నివిధాలాతోడ్పడి అతని చిరకాల అభిలాష ఫలించడానికి, అవకాశం లభించిందనటంలో అతిశయోక్తి యేమీ లేదు.

ఇదేవిధంగా ఏడు సంవత్సరాలు కృషిచేస్తేగాని, తనూ గంగాధరంతటివాడవుతాడు. అతనివలెనే రెండువందల యాభై రూపాయిల జీతం సంపాదిస్తాడు. కుటుంబాన్ని పోషించ గలుగుతాడు కాని ఏడు సంవత్సరాలు గడుపుటమాత్రం, గడ్డుసమస్యేఅయింది శ్రీహరికి. అయితేనేమిఆతనికి, జంధ్యం కావలెను గదా! యే మాత్రం అవకాశం దొరికినా విజయపత్రాన్ని సాధించితేగాని, నిద్రించనని, పట్టుబట్టి కూర్చున్న శ్రీహరి పట్టుదల గెల్చింది. ఆ యేడు సంవత్సరాలలో యెన్నో మార్పులు జరిగినాయి. తనకుటుంబము, యెన్నో వాక్యాలు విని కొంత ధైర్యం తెచ్చుకొని తన్కిన కన్నకొండకు పుస్తకమించినారు

గ్రీష్మాకర్షల అనంతరం, యిల్లి కొంత కాలం నిరీక్ష, విడిచిపెట్టవలసి వచ్చింది. గంగాధర్ తన తల్లిని వెంట పెట్టుకొని, తన మేనమామలవారికి వెళుతున్నాడు. శ్రీహరికి పరీక్షలు దగ్గర వుండబట్టి రాత్రిళ్ళు నిద్రమానివేయలేదు. ప్రక్కనే తన మిత్రుని యింటిలో వసతికుదిర్చి, వెళ్ళిపోయినాడు. శ్రీహరి యిష్టమును యథాప్రకారం, ఒంటరివాడైనాడు. స్థిమిత పడుతున్న అతనిహృదయంలో మళ్ళీ చిరాకుకలిగింది. కాలేజీ మానుకున్నాడు. వెనుకటిమోస్తరే, పైత్యపుకోపు, పొగ్యలనుఅనుసరించియథాతథంగా వాడుకుంటూవున్నాడు.

ఈవిధంగా, నెలరోజులు గడిపివేశాడు. స్టేషన్‌లోని స్టాల్‌లో చేర్చాలాడ వేసిన బుల్లిక పత్రికపై దృష్టి పడింది. "యూనివర్సిటీపరీక్షలు" అనేశీర్షికకనపడింది. తుళ్ళిపడ్డాడు. భయ మూ లొందర, విచారమూ అన్నీ ఒకేసారి అతన్ని స్తంభింపజేశాయి. వెంటనే యింటికి పరుగెత్తుకు పోయినాడు. తాళం తెరచి, లోన ప్రవేశించినాడు. కాని కాళ్ళాడటం లేదు: లోపలికడ దగ్గరకి వెళ్ళే వరకు అతనికి దుఃఖము మరీ యెక్కువైంది. వెంటనే యివతలకి వచ్చి తన పుస్తకాలు, బట్టలూ, సర్దుకుని, బయలుదేరినాడు. ఇంటిదగ్గర ఆఖరు దర్శనం.

ఇప్పుడు శ్రీహరి ఆ వీధిలోనే గంగాధర్ మిత్రునియింటిలోవుంటున్నాడు. పరీక్షలు నెలరోజులే వుండబట్టి రాత్రిబవళ్ళు చదువుతున్నాడేగాని మనస్సు స్థిమితంగా లేదు. పాడాశేన్నో, వెనుకబడి పోవడంచేత అన్నీ వ్రాసుకుని, చదువు పూర్తి చేయవలె.

తుదకు అంతా సక్రమంగానే జరిగినవి. పరీక్షలుకూడా సక్రమంగానే జరిగినవి. అదేరోజు గంగాధర్ వచ్చి చేరుకున్నాడు.

'ఏం శ్రీహరీ! పరీక్ష బాగా వ్రాసినావా!'

'ఆఁ, అంత తృప్తికరంగా వుండలేదు గంగాధర్. యీ సంవత్సరం నుండి ఆ కాస్త 'Distinction Prize, Scholarship' ఎగిరిపోవచ్చు.

"సరే, విచారించకు, ప్యాసయితే, తరువాత చూచుకోవచ్చు."

గంగాధర్ 'లీవు పూర్తయుటచే, డ్యూటీలో చేరుకున్నాడు. నెలరోజుల తరువాత, ఫలితాలు తేలి, శ్రీ హరి అంచనా వేసినట్టే జరిగింది. ఈ సంవత్సరం తనతో యెల్లప్పుడు పోటీ చేస్తున్న వేరొక ఖద్దరవాడికి వచ్చింది. 'Distinction Prize' యీమధ్యనే గంగాధర్‌కు, దూర ప్రదేశాలకు ట్రాన్స్‌ఫర్ చేయబడ్డట్టుగా, ఆర్డరు రావటం, శ్రీహరిపై మళ్ళీ, పిడుగు పడినట్టయింది.

రెండుసంవత్సరాలకాలం, శ్రీహరికి మరీ కటువుగా నడిచింది. ట్యూషనులు కూడా యెక్కువగా లేక తెలిసినవారి సహాయం కూడా చెప్పుకోతగినంత లభించకపోవడం గంగాధర్ దూరదేశాలకు పోవడం, యివన్నీ వకేసారి సంభవించి చాలా అవస్థల పడ్డాడు.

యేదో విధంగా కష్టపడి పట్టుదలగా చదువు పూర్తిచేసినాడు. శ్రీహరి ఆశ నెరవేరాలేదు. తన 'కకాలాంధాలంత పుష్పించి ఫలించింది. పరీక్ష అయినటం, ఆ తరువాత కొద్దికోజులలోనే ఫలితాలు ప్రకటించబడటం జరిగింది. యీ సారి బి. ఏ. పరీక్షలో Distinction' తెచ్చినాడు. పట్టభద్రుడైనాడు. తనకోరిక నెగ్గింది. 'జంధ్యం లభించింది. ముప్పూరి జంధ్యం మురిసిపోవలసింది కదా! లేదు.

నేడతని ఫలితమున, విషాదనే ఖిలలు కొన్నవి. కన్నులెర్రబారినవి. నీళ్ళునిండినవి. ఆకోజంతా, శ్రీహరితనయుముకు వెళ్ళనేలేదు. కాలేజీఆవరణలోపార్కులో వంటరిగాకూర్చొని, యేడుపటంపారంభించినాడు. తనను అన్నివిధాల ఆదరించి, నేడీస్థితికి తెచ్చిన దయామయుడు, యీనాన్నని చూడకుండానే, పోయినాడు. దుఃఖమెక్కువైంది. నేడతడు బ్రతికివుంటే, తనకెంతపొగడేవాడు! యెంత సంతోషించేవాడు! తుదకు దివంగతుడవుతూకూడా తనతుదిసారికోరిక, యిదేకోరుకున్నాడు, కోరికపూర్తయింది. కాని చూచుకోవడం లేదుకోలేదు. యెంత విచారించితే యేంలాభం, దుఃఖాశ్రువులు, యేకధారగా, ప్రవహిస్తూనేవున్నాయి. తనతోడి విద్యార్థులు, వొకళ్ళవెనుక వొకళ్ళువచ్చి, చేతిలోనే యికలిపి నీవు ప్రథమశ్రేణిలో ప్యాసయినావు. కాలేజీతరపున నీకు బహుమతినీయడానికికూడా, నిర్ణయించినారు" అంటూంటే, వారికి సమాధానంగా, కన్నీటి చుక్క నొక్కటి, వారిచేతిమీదరాల్చి, కృతజ్ఞతలు, తెలియజేసుకున్నాడు. కొందరుకారణమారయలేక యేదో విపత్తు సంభవించియుంటుందని తలంచేవారు మరికొందరు ప్రథమశ్రేణిలో ప్యాసవాలని చదవితే మతి చలించిందన్నారు. యీవిధంగా యెవరికితోచినట్టు వారుభావించి వెళ్ళిపోయినారు. యింకాకొందరు యితనిస్థితి గమనించి వలుకరించనేలేదు. శ్రీ హరి వీరురానందుకైతేనేమి వచ్చి అపార్థాలు చేసుకున్నందుకైతేనేమి, దుఃఖించడం లేదు. అతనిదుఃఖకారణము వీరందరికి అభేద్యము. సాయంత్రందాకా తానావిధంగానే కాలేజి ఆవరణలో గడిపి రాత్రిఅయినాక యిల్లుచేరుకున్నాడు.

శ్రీహరికి యిప్పుడు జంధ్యం లేదన్న కొరత తీరింది. కాని కూటికొరతమాత్రం తీరలేదు. సత్కారంజరిగి తేగదా! సత్కారాలుజరిగే సమయాల్లో జంధ్యం లేకపోయింది. జంధ్యంవచ్చేసరికి సత్కరించేవారు లేకపోయినారు.

అతనిస్థితి యిప్పుడు "ఒకటియుండి నవోట మరియొకటి లేదు" అన్నట్టుగా వుంది.

ఇతరత్రాయే అన్నదాతలేకుండా కేవలం లెక్కలమీదనే ఆధారపడి జీవయాత్ర సాగించుకునేవారికి యేపనీ లభించకపోవుటయేకాక వారి విద్యా విజ్ఞానము అడివినగాచిన వెన్నెలైపోవడం ఘోరమేనంటే సత్యదూరము కాదు.

ఏడుసంవత్సరాలుగా రాత్రింబవళ్ళు యేకధాటిగా కృషిచేసి నిర్మించుకున్న ఆశాసౌధాలన్ని అమాంతంగా కూలిపోయినట్టయింది శ్రీహరికి. తనూ అందరిమాదిరే కాగితంముక్కకోసమే రక్తమాంసాలాడినట్టు యిప్పుడు తెలుసుకున్నాడు. ఎన్నెన్నో ఆశలు పెట్టుకొని తానేము ప్రత్యేకతనంపాదిస్తానని అనుకుంటూన్న శ్రీహరిగారి ఊహలన్నీ ఉట్టిగాఅయిపోయి పొట్టి అప్పటికీ యిప్పటికీ ఉట్టిదిగానే వుండిపోయింది. ఆఫీసులచుట్టూ తిరగడం మాత్రంతప్పలేదు. యెక్కడికివెళ్ళినా "ఖాళీలేదు"అనే శబ్దమేతప్ప మరొకటి కనుపించటంలేదు. ఏంచేస్తాడు? నరిదాపులేని బీదవారికి యెన్నివుంటే మాత్రం యేంలాభం! ఆదరించి సత్కరించినవాడేలేకపోయినతరువాత అతని దగ్గర యెంతవిజ్ఞానము యెన్నిసర్టిఫికేట్లువుంటేనూ మాత్రం కడుపునిండుతుందా? యిప్పుడు శ్రీహరికికూడా అంతే అయింది. అతడు అప్పుడు జంధ్యంలేని బ్రాహ్మణుడుగావుండి అవస్థలపడ్డాడు, ఇప్పుడు బ్రాహ్మణుడయికూడా అవస్థలుపడుతూనేవున్నాడు. విధి- ఏంచేస్తాడు.

—:సంపూర్ణం:—

సైకిళ్ళకు తాళాలు వేసి

ఉంచవలెను. సైకిళ్ళ చౌర్యం జరుగకుండా ఉండవలెనంటే ప్రజలు తమ సైకిళ్ళను తాము ఉండనట్టిచోట పెట్టినపుడుగాని, లేక సైకిలుస్టాండు కీపర్లకు అప్పగించని సందర్భములలోను వాటికి తాళములు వేసిఉంచడం మంచిదని ఇందుమూలంగా కోరబడుతున్నారు.

అఖిల భారత ముదిరాజ ప్రథమ మహాసభ

(ప్రత్యేక విలేఖరి)

హయిదరాబాదు, జూన్ 13

అఖిలభారత ముదిరాజ ప్రథమ మహాసభను ప్రారంభించుతూ, విద్యాశాఖా మంత్రి శ్రీ గోపాలరావు ఎక్బోటే గారు ఇట్లు నుడివిరి. "వెనుకబడిన వర్గాలవారిఅభివృద్ధికిగానురాష్ట్ర ప్రభుత్వము కావించిన కృషి మరియు వారికి ఉద్యోగాలలో నూటికి 18 వంతుల సీట్లు కేటాయింపబడినవి..." కాని, ఈవిషయము సత్యదూరమనియు కేవలము హరిజనులకుమాత్రమే సౌకర్యములు కలుగజేయబడినవనియు, వెనుకబడిన వర్గములవారికి ఎట్టిసౌకర్యములు కలుగజేయబడలేదనియు, వెనుకబడిన వర్గాల కాన్ఫెరెన్సు అధ్యక్షులు శ్రీ బొజ్జం నరసింహులుగారు నిరూపించుచు ఈ క్రింది వివరములను తెలిపిరి.

"వెనుకబడిన వర్గాల కాన్ఫరెన్సు పక్షమున రెండు సంవత్సరముల నుండి కృషి సలిపినను, ఇంతవరకు ఫలితము శూన్యమే యైనది.

"కేవలము విద్యార్థులకు కాలేజిలందు అయిదు సీట్లు కేటాయింపబడెను. కాలేజి వేతనములు కాని, పరీక్షఫీసుకాని ఇంతవరకు రద్దు చేయబడలేదు. ఇతర రాష్ట్రములలో ఎన్నియో సౌకర్యములుండ, గతనంవత్సరము ఇచటు ఒకలక్ష డెబ్బదివేల రూపాయలు ప్రభుత్వముకేటాయించగలిగినది. ఇందులోనుండి, కాలేజి విద్యార్థులకు రు. 15/-లు ఉన్నత విద్యార్థులకు రు 10/-, ప్రాథమిక విద్యార్థులకు రు 5/-లు చొప్పునఇచ్చుటకు ఏర్పాటు చేయబడెను. అయితే ఈ పథకము, విద్యార్థుల పోషకుల నెలాదాయము రు 40/-లున్న పక్షమునే ఉద్దేశింపబడెను ఇతరరాష్ట్రములలో కాలేజి విద్యార్థుల నుండి, వారి పోషకుల నెలాదాయము రు 1500/-ల వరకున్నచో, అర్థఫీసు, రు 3000/- జీతతము గల పోషకులు తాలూకు విద్యార్థులనుండి పూర్తి ఫీసు తీసికొనుచు, రు1500/-లకన్న తక్కువ ఆదాయమున్నచో ఫీసు పూర్తిగా తీసికొనుచుండుట లేదు. కట్టిగా ప్రభుత్వము నిచ్చిన కమీషను వారి రిపోర్టులో ఏ సౌకర్యముల గురించి సిఫారసుచేయబడునో వాటినే మేము అవలంబించుదుము" నిజమైన ప్రభుత్వమువారందరు. కాని పర్యవసానము మాత్రము శూన్యము."

ఇప్పట్ల శ్రీనరసింహులుగారు, వెనుకబడియున్నవర్గములవారిని జాగ్రత్తగా నుండుటకు హెచ్చరించిరి.

శ్రీ ఆవంచ సీతారామరావు

— అలా కాదబ్బాయి, నేటి సమాజంలో ఆవిధంగా అనుకుంటూకూచుంటే, మనమొక అడుగుకూడా ముందుకు వేయలేము. అదీకాకుండ, మనచేతం పూజాస్వామ్యం అన్ని మరువకూడదు. మన సమాజంలో, పరస్పరసానుభూతి సహాయం, ఆదరణాలనే విషయాలు. యిప్పుడే కాదు వేదకాలం నుండి కూడా వస్తున్న ఆచారాలు ఇప్పటికి నూటిలో కొంతమందియైనా సానుభూతి పరులు లేకనటాకి వీలులేదు. కాబట్టి, నీ పటువంటివేమీ విచారించనక్కరలేదు. యే దో కొద్దిరోజులు కష్టపడ్డావంటే, నీజీవితమే ఒక సమస్యగా పరిణమించి, బాధ పడుతున్న చిక్కు వదలిపోతుంది."

—'కా...ని...యీసమయంలో అటువంటి దాతలువున్నా! యీకటువు రోజుల్లో వావంటి దరిద్రుడికి సాయం చేయడం ధైర్యమేనని చెప్పవలసియుంటుంది."

—'ఇదిగో, అబ్బాయి! నేనంకాలయేసి వినదలుచుకోలేదు. నీవు, మా అబ్బాయి చిన్నతనంనుండి స్నేహితులు, నాకు మా అబ్బాయియెంతో నీవూ అంతే. అందులకై ఖచ్చితంగా చెపుతున్నాను. మనమే మాట్లాడకుండా వెళ్ళి స్కూల్లో చేరిపో, ప్రస్తుతానికక్కడనే భోజనం చేయి. పుస్తకాలు అవీ, నేను చూసుకుంటాను."

—'చేరిపో మరీ! నాన్నగారు చెప్పినట్టు చేయి, మూడు సంవత్సరాలువృధాగాగడిచేశావు. యింకా పరీక్షలు దాదాపు యెనిమిది మాసాలున్నాయి. మిడిల్‌స్కూలు సర్టిఫికేటైన వస్తుందిగా! నా మాట విను" అన్నాడు గంగాధర్. అటు తండ్రికి ఇటు శ్రీహరికి నచ్చజెప్పి, తుదకు ఒప్పించ గలిగినందుకు గంగాధర్ తన్ను తానే మెచ్చుకుని, సంతోషించినాడు.

మూడు సంవత్సరాలనుంచి, దేశాలు తిరిగి పడరాని బాధలు పడికష్టాలకాకల కోర్చి క్రొత్త ధూళి రేసుకున్న హృదయక్షేత్రంపై నీలాంబరుడు చెప్పిన మాటలు చూచినసానుభూతి తొలకరి జానలవలే పనిచేసినవి. యేనాడో, వాడి యెండిపోవనున్న ఆశాలతకు మరొకసారి చిగుర్చుట కవకాశము లభించినది. ఉప్పొంగి పోయినాడు. స్కూల్లో చేరిపోవడమే తడవుగా తనకు కావలసిన యావత్తు వస్తువులు సేకరింపబడ్డాయి. గంగాధర్ కొన్ని ట్యూషన్లు సంపాదించి పెట్టినాడు. యీ విధంగా యిప్పుడు శ్రీ హరికి చేతినిండా డబ్బు, కడుపునిండా తిండి ఒంటినిండా బట్టలకు కొదువలేకుండా పోయింది. చాలాకాలం తరువాత స్కూలో చేరడంమూలాన అతనికంతాళ్ళశౌన వైరాగ్యాలవల్ల కలిగేటదార్పు విధాల కష్టాలకు గురి అవుతున్నా, తనకు సంబంధమే లేనట్లు విని వూరుకున్నాడు. నీలాంబరుడిగారి ధర్మ మా అంటు, తనజీవితం మాత్రం, ధర్మాగా గడిచిపోతుంది. చదువుకూడా నిరాటంకముగా జరుగుతుంది. అన్నివిధాల సహాయం లభిస్తే, విజ్ఞాన మార్జించడానికి, కొదువేముంటుంది?

శ్రీహరి దృష్టి యిప్పుడు కేవలం చదువుమీదే, కేంద్రీకరించి వుంది. సిగరెట్టు, టి, కాఫి మొదలగునవన్నీ వదిలివేసినాడు. అతనికి సర్వస్వం, చదువే అయింది. కాలం చూస్తువుండగానే గడిచిపోయింది. వృద్ధుడగు నీలాంబరుడు, చాలాసంతోషిస్తూ వుండేవాడు. బీదకుర్రవాడని సహాయం చేసినందుకు శ్రద్ధాభక్తులతో చదువుకుంటు, యేటేటా, విజయ సోపానావరోహణ, సలుపుచున్న శ్రీహరిని చూస్తు తనజన్మ సాఫల్యమైందని తనజీవిత తుదిఘడియల్లోనైనా పేదవారికి, కించిత్తు సహాయం చేయగలిగానని, తృప్తిపడుతువుండేవాడు. ఈ మధ్య నీలాంబరునికి, రెండుమూడు సార్లు శరీరాస్వస్థత యేర్పడి, కఠినమైన ఘడియల నదుర్కొనవలసి వచ్చినది. ఆ సమయాల్లో యింటివారికన్నా శ్రీహరియేయెక్కువ శ్రద్ధాభక్తులతో పరిచర్యచేస్తు యింటాబయటా, తానేయైకనుపట్టుచుండేవాడు. మళ్ళీయిప్పటికి, వారం రోజుల నుండి నీలాంబరునికి, అట్టి పరిస్థితియే సంభవించింది. ఉదయం మొదలు, నాలుగైదుసార్లు డాక్టర్లను పిలువటం మందులు చేపడం, పరిచర్యలు చేయడం, మొదలుగాగలవన్నీ శ్రీహరిస్వయముగా చూసుకునేవాడు. గంగాధరు వెప్పుడూ, యేపనీ చేయనిచ్చేవాడు కాడు 'నీవుఆఫీసుకు వెళ్ళిపోవోయ్, నేనంతా చూసుకుంటాను' అని తరిమివేసేవాడు. కాని యీసారి శ్రీహరి పరిచర్యల ఫలితం దక్కకుండాపోయినది. వృద్ధాప్యంతోపాటు గుండెజబ్బు మరీ యెక్కువైంది. డాక్టర్ల కృషి నిష్ఫలమయి ఫలితాలు, వ్యర్థమయిపోవడంవల్ల శ్రీహరి కృష, 'పీనుగకు చేసిన శృంగారం'వలె అయింది. నీలాంబరుడు దివంగతుడైనాడు.

శ్రీహరికి ప్రపంచంలో యెవరైనా వున్నారని చెప్పదలుచుకుంటే, ప్రప్రథమమున, చెప్పుకొనవలసిన, తనదాత, తనను మళ్ళీ అనాథుని జేసి వెళ్ళిపోయినాడు. శ్రీహరి గుండె బద్దలయేటట్టు బాదుకొంటూ, ఒకవైపు గంగాధర్ ఒకవైపు శ్రీహరి శవంమీదపడి యెంతో సేపు దుఃఖించినారు "యేం లాభం! వీరియేడుపు వింటూడా! వీరువున్నంత కాలం అతను వుండటానికి అంతా ఒక ఘడియనే పుట్టలేదుగా.!" అనే

విశాలాంధ్ర

—:()o.):—

తీగలెగసి
విపంచిపై
స్వరములనే
సవరింపుము
విడిపోయిన
మూడుమర్మ
లిగయింపగ
చెయ్యిచెయ్యి
కలిపియుచు
నడిపించుము-
వెలుగారని
జీవంలో
మేల్కొల్పును
పలికింపుము.
తెలంగాణ
వెన్నెముకగ
ఆకారం
పూరింపును
యికస్సుపై
వ్యాపింపును
కృతార్థతా
పాత్రమువై
విశాలాంధ్ర
ఉదయానికి
హృదయాంజలు
లర్పింపును
సమతాగత
త్వజభుజమై
జీనారుణ
తోరణమై
పరిమళించు

"జయంతి"

ప్రకటన

నా భర్తయగు మల్లారెడ్డి వల్లు నారసింహారెడ్డి సాకిన నానపురంశివారు మ॥ పోచన్న పేట తా॥ జనగామ జిలే వరంగల్ గారికి ఈ పత్రికాముఖాలమున తెలియచేయునదేమనగా మన వివాహమై ఆరు సంవత్సరములైనది. నేను కాపురమునకు వచ్చి రెండు సంవత్సరములైనది కాని నీతో నాకు సంసారసౌఖ్యము కలుగలేదు దీని వల్ల నీకు నపుంసకత్వము లేనటు తెలియుచున్నది. ఇట్టి నపుంసకునితో ఒక యవ్వనవతి కాపురము చేయుచు తన జీవితమును దుఃఖముతో గడుపజాలదు కావున రెండవ వివాహము చేసికొనసిద్ధముగానున్నాను ఒకవేళ నేనులేన్నది అసత్యమైన రెండు నెలలో నీ పురుషత్వము నిరూపించుకొనగలవు. గడవుదాటినట్టు నేను పునర్వివాహము చేసికొనగలను తర్వాత నా పై నీ కేలాంటి హక్కు వుండజాలదు.

ఇట్లు
యశోద వల్లు రాంరెడ్డి,
నివాసము గొల్లపల్లి తా॥ గజ్వెల్.

EDITED PRINTED AND PUBLISHED BY N. NAROTHAM REDDY M.A., FOR THE GOLKONDA PUBLICATIONS LTD., AT GOLKONDA PRESS HYDERABAD.